



# కమనీయం.. రమణీయం.. రామయ్య కళ్యాణం

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 22, డిసెంబర్ 2022 16 పేజీలు

## తమ్ముళ్లూ.. రెడీనా

### మీరు సిద్ధమైతే నేనూ సిద్ధం

- తిరుగులేని పార్టీగా టిడిపిని నిలబెడదాం
- పార్టీ పునర్నిర్మాణానికి కలిసి సాగుదాం
- పార్టీ వీడిన వారు స్వగృహానికి రావాలి
- మీ అభిమానం ఆంధ్రా కన్నా మిన్నగా ఉంది
- శంఖారావం సభలో చంద్రబాబు నాయుడు
- ఘనంగా స్వాగతం పలికి టిడిపి శ్రేణులు



తెలంగాణలో పున:నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ ఖమ్మం వేదికగా వేసిన తొలి అడుగు సఫలీకృతమైంది. బలమైన నాయ కత్వం లేకపోయినా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు పూర్వ వైభవ ఆకాంక్షలకు ఊపిరులూదారు. ఈ సందర్భంగా ఖమ్మం శంఖారావ సభలో చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. తమ్ముళ్లూ పార్టీ పూర్వవైభవానికి మీరు రెడీనా.. మీరు సిద్ధమైతే నేనూ సిద్ధమేనని అన్నారు. కొత్త నాయకులను తయారు చేసుకుందాం.. పార్టీ వీడి వెళ్లిన వారిని తిరిగి ఆహ్వానిద్దాం.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని పార్టీగా తీర్చిదిద్దుదామని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.

ఖమ్మం, ప్రభాతవార్త

2 లో..





## బాంబుల మోతల సాక్షిగా భారీ స్కెచ్

### ప్రభుత్వ భూమి ఆక్రమణకు మరో పన్నాగం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపాలెం వేదికగా మరో అక్రమానికి తెరలేచింది. బాంబుల మోతల నడుమ ఆఘమేఘాల మీద ఓ వెంచర్ ఏర్పాటైపోయింది. ఆ వెంచర్‌ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టేలా పక్కా ప్లాన్‌తో పని జరిగిపోతోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూమిని వెంచర్‌గా మార్చడమే కాకుండా ఆ భూమిలో రాళ్ళ గుట్టను తొలగించడానికి బహిరంగంగా బ్లాస్టింగ్‌లు చేస్తున్నా అధికారులు మాత్రం ఆ మోతలు తమ చెవిన పడలేదంటున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టేలా పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పాతపాటే పాడుతున్నారు.

2వ పేజీలో...

- ప్రైవేట్ వెంచర్ పేరుతో ప్రభుత్వ భూమికి ఎసరు
- భారీ పేలుళ్ళ నడుమ ఆఘమేఘాల మీద వెలసిన వెంచర్
- ప్రైవేట్ వెంచర్ పక్కనే ప్రభుత్వ భూమి
- కళ్ళ ముందే అక్రమం జరుగుతున్నా కళ్ళు తెరవని అధికారులు
- రెడ్డిపాలెం వేదికగా రియల్టర్ దుస్సాహసం

# బాంబు మోతల సాక్షిగా

# భారీ స్కెచ్

(మొదటి పేజీ తరువాయి..)





ఖమ్మం రూరల్ మండల పరిధిలోని రెడ్డిపాలెం సమీపంలో ఆగమేఘాల మీద ఏర్పాటవుతున్న వెంచర్‌పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు వెంచర్ ఏర్పాటే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుండగా, భారీ బ్లాస్టింగ్‌లు రియల్టర్ దుస్సాహసానికి నిదర్శనమవుతున్నాయి. వ్యవసాయ భూమిని వెంచర్‌గా మార్చడంలో ఎటువంటి అనుమతులు లేకుండానే బాంబులతో రాళ్ళ గుట్టను తొలగించి భారీ వాహనాలతో హడావుడిగా ఆ ప్రదేశాన్ని చదును చేసేశారు. ఇదంత ఒక భాగం కాగా ఇంత హడావుడిగా అందరి కళ్ళు గప్పి వెంచర్ ఏర్పాటు చేయడం వెనుక భారీ వ్యూహమే ఉన్నట్లు తెలుస్తోంది. సదరు రియల్టర్ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న వెంచర్ వెనుక ప్రభుత్వ భూమి ఉండగా దానికి ఎసరు పెట్టే భాగంలోనే ఇదంత జరుగుతున్నట్లు తెలుస్తోంది. చెరువు శిఖం భూములు, పంట కాలువలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలో అందె వేసిన చేయిగా ఉన్న ఓ బడా రియల్టరే ఈ వెంచర్‌ను కూడా ఏర్పాటు చేయడంతో ఈ అనుమానాలకు బలం చేకూరింది. ప్రస్తుతం ఏర్పాటవుతున్న వెంచర్ దగ్గరలో సదరు రియల్టర్ గతంలో ఓ వెంచర్ ఏర్పాటు చేశారు. అప్పట్లోనే ఆ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసినట్లు సమాచారం. కాగా ప్రభుత్వ భూమి ఆక్రమణ మాట ఎలా ఉన్నా బాంబుల మోతల నడుమ నిబంధనలకు విరుద్ధంగా సదరు రియల్టర్ చదును చేసే పనులు చేస్తున్నా కన్నెత్తి చూడని అధికారులు ప్రభుత్వ భూమిని కలిపేస్తున్నా కదిలే పరిస్థితి రూరల్‌లో కనిపించడంలేదు. కలెక్టర్ ఆదేశాలతో రూరల్ మండలంలో గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు విషయంలో కఠినంగా వ్యవహరించిన అధికారులు సదరు బడా రియల్టర్ వెంచర్ల పైపు కన్నెత్తి కూడా చూసిన పాపాన పోలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణ విషయంలో కూడా స్పందిస్తారన్న నమ్మకం స్థానిక ప్రజల్లో లేకుండా పోయింది.ఏదేమైనప్పటికీ రెడ్డిపాలెం సమీపంలో విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుండి కాపాడుకోవడానికి జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏరియాలో అత్యధికంగా బొగ్గు రవాణా

**కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన గతంలో ఎన్నడూ సాధించని విధంగా అత్యధికంగా 54,902 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింది. గతంలో ఈ నెల 10వ తేదీన సాధించిన 54,116 టన్నుల రికార్డును అధిగమించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం రమేష్ మాట్లాడుతూ... ఈ రికార్డు బొగ్గు రవాణా కార్యక్రమాల్లో పాలు పంచుకున్న ఉద్యోగులను, సూపర్‌వైజర్లను, యూనియన్లను, అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఇందులో భాగమైన ప్రతీ ఒక్కరికీ అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే నిర్వాసితులకు తీపికబురు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు తుమ్మలనగర్ కాలనీ వాసులపై రైల్వే అధికారుల దాష్టికత్వానికి రెండు సంవత్సరాలు దాటిందని, అయినా వారిపై కరుణ చూపలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కలెక్టర్ అనుదీప్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు., దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే తుమ్మలనగర్‌కాలనీ వాసులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, సతీస్, గణేష్, తుమ్మల నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

మాతాశిశు సంరక్షణకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టారు. సీఎం కేసీఆర్ ఆదేశాలు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో న్యూట్రిషన్ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డాక్టర్ హిమానియేల్, ఫ్లోర్ లీడర్ కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, పల్లపు లక్ష్మణ్, సత్యభామ, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, వనచర్ల విమల, సహారా బేగం, అఫ్జలున్నీసా బేగం, సత్యనారాయణ చారీ, మాదా సత్యవతి, కల్యాణి, నళిని జయంతి తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముళ్లూ రెడీనా?

(మొదటి పేజీ తరువాయి..)



ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా అధికారం కన్నా ప్రజాభిమానమే ముఖ్యమని తెలంగాణ ప్రజల అభిమానాన్ని చూరగొనడం తనకు ఆనందంగా ఉందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఆంధ్రాలో కన్నా మిన్నగా ఖమ్మంలో ప్రజలు నీరాజనాలు పలకడాన్ని తానెన్నడూ మర్చిపోలేనని తెలిపారు. ఏ కార్యకర్తా అధైర్య పడాల్సిన అవసరం లేదని అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ ఒక బలమైన శక్తిగా అవతరించబోతుందని కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోశారు. రాబోయే 40 ఏళ్లకు సరిపడా నాలెడ్జిని నేటి యువతకు అందిస్తున్నానని, ఇదే స్ఫూర్తి విజన్ 2020లో ఐటీ నిర్మాణానికి పునాదులు వేసిన ఘనత టీడీపీ హయంలోనే జరిగిందన్నారు. తెలంగాణలో ఎస్ఆర్ఎస్‌పి, దేవాదుల, నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు వేసింది నేనేనని అన్నారు. భద్రాచలం కరకట్ట నిర్మాణానికి ఆనాడు 50 కోట్లను కేటాయించడం వల్ల గోదావరి వరదలకు భద్రాచలం నేడు సురక్షితంగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, సూర్యాపేట హైవే నిర్మాణాలు,సైబరాబాద్,హైటెక్ సిటీ,శంషాబాద్ ఎయిర్‌పోర్టు వంటివి నా హయంలోనే పూర్తి చేశానని పేర్కొన్నారు.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు ఏం కావాలో వాటిని ఆచరణలో చేసి చూపించానని, అయితే ఐటీ రంగాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బిల్‌గేట్స్ వంటి వారిని కూడా మెప్పించి విప్లవాత్మకమైన టెక్నాలజీని ప్రవేశపెట్టానని అన్నారు. బిల్‌గేట్స్ కనీసం నాకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, మందు పార్టీకి ఆహ్వానిస్తే తనను తాగుబోతు అంటారని కనీసం ఆ పార్టీకి కూడా వెళ్లలేదని, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు పది నిమిషాల గడువు కావాలని ఆనాడు బిల్‌గేట్స్‌తో అడిగితే దానికి అంగీకరించి తనతో సంభాషించి బిల్‌గేట్స్ చేత శభాష్ అనిపించుకున్నానని పేర్కొన్నారు. కానీ కొందరు నాకంటే వయసులో చిన్నవారు ముఖ్యమంత్రి అయ్యారని, నేను ముఖ్యమంత్రి అయ్యాక పుట్టిన వారు నేడు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని వారికి కనీసం ఐటీ రంగంపై అవగాహన లేదని పరోక్షంగా ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని అవహేళన చేస్తున్నారని అటువంటి వారికి ఖమ్మం బహిరంగ సభతో వారికి సమాధానం దొరుకుతుందని అన్నారు ఖమ్మంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తల బలం చూసి ఎప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిపోయినవారు తిరిగి రావాలని, టీడీపీని బలోపేతం చేయటంలో ముందు ఉండాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్న గర్వంగా ఉండాలని టీడీపీ ఆశిస్తుందని, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలని ఆనాడు నందమూరి తారక రామారావు కోరారని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. శక్తివంతమైన యువత భారతదేశంలో ఎక్కువగా ఉందని, సంపద సృష్టించడంలో వారు కీలకపాత్ర పోషిస్తారని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసి రెండు తెలుగు రాష్ట్రాలను ఒకటి రెండు స్థానాల్లో నిలబెట్టేందుకు నా వంతు ప్రయత్నాలు చేస్తున్నానని వివరించారు. సెల్‌ఫోన్ వాడకం ఎక్కువగా చేసేందుకు ఆనాడు నా హయంలోనే జరిగిందని, దానిని ఎవరు మర్చిపోవద్దని, భార్యను విడిచి భర్త, భర్తను విడిచి భార్య ఉంటుందేమో గాని, వారు ఇద్దరు మాత్రం సెల్‌ఫోన్ వదలడం లేదని అన్నారు. టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పట్టిష్టం చేయటంలో ఆ నాడు విజన్ 2020లో భాగంగా ముందుచూపుగా అభివృద్ధికి బాటలు వేశానని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి కార్యర్తలు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యేలు లేకపోయిన, ఎంపీలు లేకపోయినా మిమ్మల్ని నాయకులుగా తయారు చేస్తానని అందుకు మీరు సిద్ధమా అని కార్యకర్తల్లో జోష్ నింపారు. తెలంగాణ ప్రభుత్వం పైనా, అటు మోడీ, ఇటు జగన్‌మోహన్‌రెడ్డిపైన ఎటువంటి వంటి విమర్శలు చేయకుండానే చందద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్,పోలిట్ బ్యూరో సభ్యులు రాయల చంద్రశేఖర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంటరీ నియోజవకర్గ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని,టీడీపీ నేతలు ప్రసన్న, భూపాల్‌రెడ్డి,వాసిరెడ్డి రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో నూతన ఉత్సాహం

### -చంద్రబాబు సభ సక్సెస్

టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. కొన ఊపిరితో ఉన్న టీడీపీకి చందద్రబాబు నాయకుడు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన టీడీపీ విజయ శంఖారావం బహిరగం సభ సక్సెస్ కావడంతో ఆ పార్టీలో నూతన ఉత్సాహం రెట్టిపైంది. జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం నుంచి ర్యాలీగా వచ్చిన చందద్రబాబు నాయుడుకు అడుగడుగునా పార్టీ శ్రేణులు నీరాజనాలు పలికారు. ఖమ్మం అంబేద్కర్ సెంటర్‌లో చందద్రబాబునాయుడుకు భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగం కార్యకర్తల్లో జోష్ నింపింది. ఏ కార్యకర్త అధైర్యపడాల్సిన అవసరం లేదని అటు ఆంధ్రాలోనూ ఇటు తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ ఒక బలమైన శక్తిగా అవతరించబోతుందని టీడీపీ అధినేత చందద్రబాబు నాయుడు కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోశారు.

# చంద్రబాబుకు వినూత్న రీతిలో స్వాగతం

**ఖమ్మం ప్రభాతవార్త:**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో భారత రాష్ట్రసమితి చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ శాఖ నేతలు వినూత్న రీతిలో స్వాగం పలికారు. తెలంగాణ ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో అధినేత ఖమ్మం బహిరంగా సభ అనంతరం వెంకటాయపాలెం, లచ్చగూడెం మీదుగా పాతర్లపాడు వెళ్ళనున్నారు.ఈ నేపథ్యంలో మార్గమధ్యంలో ఉన్న లచ్చగూడెంగ్రామ టీఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ..ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ప్లెక్సీలో మీరు అభిమాన మా నాయకులు, మీరు మళ్ళీ ఆద్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలవాలని కోరుకుంటున్నాము అంటూ ఎన్టీఆర్ అధినేత చంద్రబాబు ఫోటోలతో ఫ్లెక్సీలు వేశారు. గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రముఖ గ్రామ నేతలు ప్రస్తుతం టీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. దీంతో తమ అభిమాన నాయకుడు చంద్రబాబు పట్ల అభిమానాన్ని ఈ విధంగా తెలియజేశారు. ఈ ప్లెక్సీ అందరినీ ఆకట్టుకుంది.

# యువకులు గంజాయి సేవించి గ్రామంలో "హల్ చల్"

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కొందరు యువకులు గంజాయి సేవించి రాత్రి సమయాలలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మంగళవారం రాత్రి గ్రామంలో కొందరు యువకులు నిర్మానుష్య ప్రదేశంలో గంజాయి సేవించి రానతని సమయంలో గ్రామాల్లోకి వచ్చి గ్రామంలో ఉన్న వీధిలైట్లను ఆఫ్ చేసి వివిధ శబ్దాలతో పెద్దగా అరుసుకుంటూ అలజడి వాతావరణంను సృష్టించారు. స్థానికులు యువకులని గుర్తించి సమాచారం ఇవ్వగా వారు ఆలస్యంగా రావడంతో పరారయ్యారు. ఇదే



క్రమంలో గ్రామంకు కొన్ని నెలలుగా పల్లె ప్రకృతి వనంతో పాటు హైస్కూల్, కాలేజీ, గ్రామంలోని చెరువుకట్టలపై ఎవ్వరూ లేని సమయంలో గంజాయి సేవించి గ్రామంలో ఉన్న మహిళలకు లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని బుధవారం ప్రజలు ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రులు కాయ కష్టం చేసుకుని పిల్లలకు విద్యను నేర్పిస్తుంటే వారు మాత్రం గంజాయికు, మద్యానికి బానిసై పేదదోవపడుతున్నారు. ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన యువత చెడు వ్యసనాల బారిన పడుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అదికారులు, పోలీస్ శాఖ వారు స్పందించి గంజాయి వల్ల కలిగే నష్టాల పట్ల యువకులకు అవగాహన కల్పించాలని తల్లిదండ్రులు, మేదావులు కోరుతున్నారు.

## పాతలచ్చగూడెంలో మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం కిష్టారం పంచాయతీ పాతలచ్చగూడెం గ్రామంలో బుధవారం మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎండి ఖాలీద్‌పాషా తండ్రి మొహ్మద్ అహ్మద్‌పాషా జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలను కాంగ్రెస్ నాయకులు, బేతంపూడి పీఏసీఎస్ ఛైర్మన్ లక్కినేని సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అన్ని గ్రామాల నుంచి ప్రతి ఒక్క క్రీడాకారుడు తమటీమ్‌తో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మేళ్లమడుగు సర్పంచి మాడె మధు, కిష్టారం సర్పంచి జబ్బ విజయలక్ష్మి, లచ్చగూడెం సర్పంచి జోగా రేణుక, కిష్టారం ఎంపీటీసీ సభ్యురాలు పూనెం స్వప్న, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఉత్తమ గృహాల ఎంపికకు పరిశీలన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓల్డ్ కాలనీ, జేకే కాలనీలోని సింగరేణి ఉద్యోగుల క్వార్టర్లను బుధవారం ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారితో పాటు కమిటీ సభ్యులు సందర్శించారు. హరిత గృహాలు ఎంపిక కోసం క్వార్టర్ల ఆవరణలో పెంచుతున్న మొక్కలు, పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించారు. పర్యావరణ హితంగా పచ్చదనంతో కళకళలాడే ఉద్యోగుల క్వార్టర్లను ఎంపిక చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, ఎస్టేట్ అధికారి పి.మహేశ్వర్, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి పాల్గొన్నారు.

## ఖమ్మం సభతో తెదేపా సత్తాచాటుతాం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
ఖమ్మం సభతో తెలంగాణలో తెదేపా సత్తా చాటబోతుందని తెదేపా పూర్వ వైభవానికి ఖమ్మంలో నిర్వహించే చంద్రబాబునాయుడి సభనాంది కానుందని తెదేపా పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ అన్నారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన సభకు ఇల్లెందు నుంచి 25 కార్లలో సుమారు 300 మంది సభకు తరలివెళ్తున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడి ఉపన్యాసంతో తెలంగాణ తమ్ముళ్లలో ఉత్సాహం రెట్టింపు కానుందని రానున్న ఎన్నికల్లో తెదేపా విజయబావుటా ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు శ్యామ్‌తివారీ, అయోధ్య నాగరాజు, కారునర్సయ్య, కంది రవి, మాటేలా రత్నాకర్, గుగులోత్ రాందాస్, రాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, శ్రీదే, జానీ మహిళా నాయకురాలు విజయ, రుక్మిణి, సామ్రాజ్యం, వెంకటరమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో స్పందించిన ప్రభుత్వం, సివిల్ సప్లై



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సమ్మెతోనే ప్రభుత్వాలు దిగివస్తాయని మరోసారి రుజువైందని హమాలీ కార్మికులకు పెరిగిన వేతనాల అమలుకై చేపట్టిన సమ్మెతో ప్రభుత్వం, సివిల్ సప్లై శాఖ దిగివచ్చిందని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ అన్నారు. గత కొద్దిరోజులుగా జీసీసీ హమాలీ కార్మికులు పెరిగిన వేతనాన్ని అమలు చేయాలంటూ చేస్తున్న సమ్మెకు కార్మిక సంఘాలు సైతం మద్దతివ్వడంతో ప్రభుత్వం, సివిల్ సప్లై అధికారులు స్పందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన జీవోను విడుదల చేయాలని సివిల్ సప్లై కమిషనర్‌కు ఆదేశాలు జారిచేసిందని నేడు అధికారికంగా జీవో విడుదల కానుందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ఇఫ్టూ ఎప్పుడూ ముందుంటుందని అనేక సమస్యల పట్ల పోరాడి కార్మికుల హక్కులను, సమస్యలను పరిష్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర నాయకులు యాకూబ్‌షావలి, పాయం వెంకన్న, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా కె.సారయ్య

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



కార్మికుల సమస్యలే ఎజెండాగా నిత్యం పోరాడుతూ సిపిఐ పార్టీని, ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని బలోపేతం చేస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఏఐటీయూసీ కేంద్రకమిటీ డిప్యూటి ఉపప్రధాన కార్యదర్శికి ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యునిగా నియమించడం హర్షణీయమని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లెందుకు కౌన్సిల్ సభ్యుడి సారయ్యకు అవకాశం దక్కడం ఇల్లెందు ప్రాంతానికి గౌరవప్రదాయకమన్నారు. ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలో జాతీయ నూతన కార్యవర్గాన్ని, కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారని తెలిపారు. సారయ్యకు అవకాశం లభించడం పట్ల రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి నజీర్ అహ్మద్, అధ్యక్షులు జంగంపల్లి మోజేష్, జి.కృష్ణ, శంశుద్దీన్, వద్ది శ్రీనివాస్, భాషపాక రవి, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవిందర్, బి.సత్యనారాయణ, బంటు యాదగిరి, బొల్లి కొమరయ్య, వళి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రంగారావు బంజర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారావు బంజర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చేవల్లి రాములు (45) బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీస్‌లకు ఫిర్యాదు సమాచారం అందించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళన




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఎన్నికలకు ముందు కేసీఆర్ ఆచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చక పోగా పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, ఇల్లెందు మండల, పట్టణ కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి ఆందోళన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేసి మాట్లాడారు. కేసీఆర్ ఎన్నికలకు ముందు పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం అంటూ ఎన్నో హామీలను గుప్పిచ్చారని కానీ ఇల్లెందులో నేటి వరకు ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇంటిని సైతం నిర్మించలేదని అన్నారు. వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు నెలనెలా సక్రమంగా ఫించన్లను సైతం అందించడం లేదని, అర్హులైన ఎంతోమందికి ఫించన్లు రావడం లేదని, దళిత బంధులో పారదర్శకత లోపించిందన్నారు. వికలాంగులకు సదరన్ క్యాంపులు సైతం ఏర్పాటు చేయకపోవడంతో ఎంతో మంది వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గుండాలలో వెంటనే అండర్‌గ్రౌండ్ మైన్‌లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రవిందర్, శంశుద్దీన్, మోజేష్; సదానందం, రవి, కృష్ణ, సత్యనారాయణ, గణపతి, యాదగిరి, వళి, కొమరయ్య, నారాయణ, నాగేశ్వర్‌రావు, రామ్మూర్తి, కట్టయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో కామేపల్లి భక్తులు



**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధరించిన స్వాములు కేరళలోని ఎరిమెలిలోని వావర్ స్వామిని బుధవారం సందర్శించి ఆనందంగా రంగులు చల్లుకొని దర్శించుకున్నారు. అనంతరం పంబలోని విఘ్నేశ్వరస్వామిని దర్శించుకొని అయ్యప్ప స్వామి సన్నిధికి చేరుకున్నారు. అయ్యప్ప స్వామి సన్నిధిలో స్వామి వారికి ఇరుముడులు సమర్పించి నెయ్యాభిషేకం చేసి మరలా తిరుగుప్రయాణం అయ్యారు. ఈ శబరిమలై యాత్రలో అయ్యప్ప భక్త మండలి పీఠం గురుస్వాములు తంగెల్లపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, తత నరేష్‌స్వామి, దుంపటి ఉపేందర్‌స్వామి, గొట్టం మురళిస్వామి, నిఖిల్ స్వామి, రాజేష్ స్వామి, తిరుపతయ్య స్వామి, మరో 35మంది స్వాములు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి తిరుగు ప్రయాణం అయ్యారు.




## ఘనంగా అయ్యప్పల ఇరుముళ్ళు కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిదిలోని చిన్నబండిరేవు గ్రామంలో ఉన్న శివాలయంలో బుధవారం అయ్యప్ప మాలదారుల ఇరుముడ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, శివాలయంలో జరిగిన స్వాముల ఇరుముళ్ళు మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములు 41 రోజులు దీక్ష చేసి ఎంతో నిష్టగా ఉన్నారని, కేరళలోని అయ్యప్పస్వామి వారి దర్శనం కోసం వెళ్తున్న స్వాముల యాత్ర విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. గురుస్వామి పూదోట శ్రీనివాసరావు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డి ఛాంపియన్ షిఫ్‌లో సత్తా చాటిన భద్రాచలం వాసి

భద్రాచలం ప్రభాతవార్త:



ఈనెల 16వ తారీకు నుండి 19వ తారీఖు వరకు జరిగిన 32వ సబ్ జూనియర్ ఇంటర్ జిల్లా కబడ్డి ఛాంపియన్షిప్ 2022లో మైనారిటీ కళాశాల విద్యార్థి నరేంద్ర క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచి కాంస్య పథకం, ప్రశాంస పత్రాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.దివాకర్‌రావు చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం భద్రాచలం మైనారిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌లాల్, హట్కార్ నరేంద్రకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించి రానున్న రోజులలో భద్రాచలం మైనారిటీ కళాశాల పేరు ప్రఖ్యాతలను జాతీయ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల కోఆర్డినేటర్లు నామా రాంబాబు, కే.హరిప్రసాద్, సిహెచ్.రాంబాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:

భద్రాచలం శాసనసభ్యులు పొదెం చేతుల మీదుగా వీరయ్య స్థానిక ఏరియా హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం, గర్భస్థ శిశువు యొక్క ఎదుగుదల కోసం ఇస్తున్నటువంటి న్యూట్రిషన్ కిట్స్ కార్యక్రమం మంచిదైనప్పటికీ, తూతూ మంత్రంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కొద్ది రోజులకే పరిమితం చేయకుండా దీనిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ ముదిగొండ రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బులిశెట్టి రంగారావు, శ్రీనివాస్ గౌడ్, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము, పిలక వెంకటరమణరెడ్డి, ఏరియా హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.




# విజయవంతమైన పెన్షనర్‌ల 6వ మహాసభలు

**-ఏపీఆర్‌పీఏ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా బంధు వెంకటేశ్వరరావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ 6వ మహాసభలు స్థానిక జీయర్ మఠంలో బుధవారం జరిగాయి. బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ .. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రకటించాల్సిన 3 డీపీలను పెన్షనర్లకు మంజూరు చేస్తూ ఏకమొత్తంలో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం



జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఎం.వీ.ఎస్.నారాయణ, ఆవుల కనకయ్య, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పెన్షనర్‌లు శాలువాలతో, పూలదండలతో సన్మానించారు. అనంతరం భద్రాచలం ఏటీవో విష్ణురావు, ఎస్‌బీఐ మేనేజర్ సుబ్రహ్మణ్యం, యూనియన్ బ్యాంకు మేనేజర్ పృద్వీరాజ్‌లు మాట్లాడుతూ .. పెన్షనర్స్ సమస్యలు మాదృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**-టిపిఏఆర్‌పీఏ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా బంధు వెంకటేశ్వరరావు**

స్థానిక జీయర్‌మఠంలో జరిగిన 6వ మహాసభలో 2023 -2025 సంవత్సరానికి తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కేవీఎస్ఎల్‌వీ ప్రసాద్‌ను సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు గౌరవఅధ్యక్షులుగా వై.మంగయ్య, కోశాధికారిగా డీ.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారిగా నాళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు, సుబ్బయ్య, శివప్రసాద్, మురళి, మరో ఐదుగురు కార్యదర్శులుగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వరద బాధితుల ఆందోళను శాంతి భద్రతల సమస్యగా మార్చడానికి ప్రభుత్వం, ఫారెస్టు అధికారుల కుట్రలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



గత 129 రోజులుగా జరుగుతున్న వరద బాధితుల ఆందోళనను శాంతిభద్రతల సమస్యగా మార్చి వరద బాధితుల ఆందోళనను అణచివేయడానికి స్థానిక ప్రజలకు, వరద బాధితులైన నిరుపేదలు, ఆదివాసీ గిరిజనులకు మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు ప్రభుత్వాన్ని విమర్శించారు. రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో బుధవారం వరద బాధితులను పరామర్శించిన సందర్భంగా న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో అవునూరి మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఐదు నెలల క్రితం గోదావరి వరదల సందర్భంగా మంచి ప్రాంత ప్రజలకు మేరకు ప్రాంతంలో నివాస స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని వరద బాధితుల పోరాట కమిటీ, సిపిఐ ఎంకల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. గత 129 రోజులుగా వరద బాధితులు, నిరుపేదలు ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఉమర్, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ కృష్ణ, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ సమస్యలపై ప్రదర్శన నిర్వహించి అనంతరం తహాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాల వల్ల సంక్షేమ పథకాలు పేదలందరికి చేరడం లేదని అన్నారు. భద్రాచలం పట్టణంలో అనేకమంది పేద ప్రజలు ఇండ్లు లేక ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే గుర్తించి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఆసరా పింఛన్లు మంజూరు అయినప్పటికీ ప్రభుత్వం ఆసరా పింఛన్ కార్డు పట్టా ఇచ్చినప్పటికీ చాలా మంది లబ్ధిదారులకు నగదు వారి అకౌంట్లో జమ కావడం లేదని అట్టి వారిని గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఆసరా పింఛన్లు అందించాలని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలు చేసే జీవో నెంబర్ 45ని రద్దుచేసి భద్రాచలం గ్రామపంచాయతీని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల సర్సింహులు, శ్రీరాములు, మువ్వ రామలక్ష్మి, బైరు వరలక్ష్మి, జక్కం గోపి, వెంకట్రావు, కాపుల గోపి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మారెడ్డి గణేష్, ఏఐవైఎఫ్ నాయకులు కొలిపాక శివ, హరీష్, బాబీ, తిరుపతి, సుశీల, గౌతమి, వెంకటమ్మా, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ 2022లో రాష్ట్ర సర్కార్ కుట్రకు పాల్పడుతుందని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కే.వి.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ ఈవెంట్స్‌లలో నిరుద్యోగులపై ఉద్దేశ్యపుర్వకంగానే కఠినంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లాంగ్ జంప్ 3.8 మీటర్ల నుంచి 4 మీటర్లకు, షాట్ పుట్ 5.6 మీటర్ల నుంచి 6 మీటర్లకు పెంచారని దీనితో ఎక్కువ మంది అభ్యర్థులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం కిన్నెరసాని నది మైదాన ప్రాంతంలో, బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఎస్సై, కానిస్టేబుల్ దేహదారుద్య పరీక్షల కొరకు సాధన చేస్తున్నఅభ్యర్థులతో మాట్లాడి వాళ్లకి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత ఆర్మీ సెలక్షన్‌లలో కూడా లాంగ్ జంప్ 4 మీటర్లు లేదని, తెలంగాణలోనే ఇలా చేస్తున్నారని విమర్శించారు. లాంగ్ జంప్‌లో నిర్ధారించిన 4 మీటర్ల లైన్ మీద పడిన అభ్యర్థులను సైతం క్వాలిఫై చేయడం లేదని అభ్యర్థులు ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. 15 రోజులుగా అభ్యర్థులు కొలతలు తగించాలని పోరాడుతున్న ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అభ్యర్థులు చెప్పుకోవడానిక వెళ్తే పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అభ్యర్థుల ఎత్తుని



మాన్యవల్ కొలవాలని డిమాండ్ చేశారు. ఈసారి పురుషులకి 1600 మీటర్లు అమ్మాయిలకి 800 మీటర్లు పెట్టారని అందుకు తగ్గట్టుగ గ్రామీణ ప్రాంతంలో కనీసం కోచింగ్ ఇప్పించే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. తెలంగాణలో క్రీడా మైదానాలు పశువులకి, అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని కనీసం గ్రౌండ్‌కి కావలసిన వసతులు కూడా లేవని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పరిచిన ఈ నిబంధనలను సడలించి పాత పద్ధతి ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయాలని లేనిచో ప్రజాక్షేత్రంలో ఈ వ్యతిరేక విధానాలను ఎండగడతామని హెచ్చరించారు.




# కదం తొక్కిన తెలుగు తమ్ముళ్ళు

## భారీగా తరలిన పసుపు దండు-ఖమ్మం సభ విజయవంతంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్...



మధిర,డిసెంబర్ 21, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఖమ్మం పట్టణంలో బుధవారం నిర్వహించిన శంఖారావం బహిరంగసభ విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొతనత ఉత్సాహం నెలకొంది. సభకు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్ళారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులతో పాటు సామాజికంగా ఓటు బ్యాంకు పరంగా బలమైన కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకత్వం గడిచిన వారం రోజులుగా క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించడంతో పెద్దఎత్తున స్వచ్ఛందంగా బహిరంగ సభ విజయవంతం కోసం తరలివెళ్ళడం కనిపించింది. ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాలలో పాటు ఖమ్మంకు సరిహద్దుగా ఉన్న చింతకాని, ముదిగొండ మండలాల నుండి కూడా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్న డా॥ వాసిరెడ్డి రామనాథం ఆద్వర్యంలో నాయకత్వం ఖమ్మం బహిరంగ సభతో పాటు చింతకాని మండలంలో పాతర్లపాడు గ్రామంలో జరగనున్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ సభలను విజయవంతం చేసేలా ప్రణాళికంగా శ్రేణులను సిద్ధం చేయడం గమనార్హం. బుధవారం వాహనాలలో తరలిన వీరు కొత్త ఉత్సాహాన్ని ప్రదర్శిసూనత ఆరుపదులు దాటినా తమ వయస్సును కూడా లెక్కచేయకుండా పలువురు నాయకులు ఆనందంతో నృత్యాలు చేస్తూ విజయ సంకేతాలను చూపుతూ ముందుకు సాగడం కనిపించింది. సభకు దండులా తరలిపోతున్న శ్రేణులను చూసిన తెలుగుదేశం పార్టీని వీడి ఇతర పార్టీలో చేరిన నాయకుల్లో కూడా ఒకింత ఉత్సాహాన్ని, గతాన్ని ఆలోచింపచేసుకునేదిగా మారిందటే అతిశయోక్తి కాదేమో... " చాప కింద నీరు"లా తెలుగుదేశం పార్టీ అబిమానులు ఓటు బ్యాంకు 2018 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్పష్టమైన బలంతో కూడిన ఫలితాలను ప్రస్ఫుటం చేసిన సంగతి విధితమే ఇదే క్రమంలో రానున్న ఎన్నికలలో కూడ వ్యూహాత్మకమైన రీతిలో తెలుగుదేశం పార్టీ తన సత్తాను చాటేందుకు ప్రయత్నిస్తుందన్న విషయంలో ప్రస్తుతం నెలకొంటున్న పరిస్థితులు బలాన్ని చేకూర్చేవిగా మారుతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎన్నో ఏళ్ళుగా రాజకీయాలలో స్తబ్దతను కొనసాగిస్తున్న తెలంగాణలోని తెలుగుదేశం పార్టీ శ్రేణ/లకు ఖమ్మంలో నిర్వహించిన శంఖారావం బహిరంగ సభ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం కనిపించింది. సరైన నాయకత్వం కానీ ముఖ్య ప్రజా ప్రతినిధులు కానీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కనీసం ఎమ్మెల్సీ కూడా లేని తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు వేలాదిగా స్వచ్ఛందంగా శ్రేణులు తరలిరావడం ఖమ్మం జిల్లా రాజకీయాలలోనే కాక రాష్ట్ర రాజకీయాలలో కూడా ఓ పెనుమార్పుకు శ్రీకారం చుట్టనున్నదన్న సంకేతాలు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేయడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ పార్టీ ఉనికికి ప్రశ్నార్ధకంగా మారింది. ఈ నేపథ్యంలో అన్ని సామాజిక వర్గాల్లో మొక్కవోని సైన్యంలా ఉండే పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నాయకుడనే దిక్కు లేకపోవడంతో ప్రత్యామ్నాయ రాజకీయ పరిస్థితుల ప్రభావం నేపథ్యంలో స్థానికంగా బలమైన అదికారంలో ఉన్న పార్టీలకు అండగా క్యాడర్ మారిపోయారు. 2018 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో తెలుగుదేశం పార్టీ పెత్తును కొనసాగించిన క్రమంలో ఊహించని రీతిలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు నియోజకవర్గాలైన అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర ప్రాంతాలపై ఆ ప్రభావం బలమైన ఓటు బ్యాంకును స్థానికంగా నిలబడిన కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీల అభ్యర్ధుల గెలుపుకు బాసటగా నిలిచింది. ఆ తర్వాత గడిచిన మూడేళ్ళుగా తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకత్వం అధికార తెరాస పార్టీలో చేరడంతో పాటు ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా ఈ ప్రాంతంపై పెద్దగా దృష్టి సారించకపోవడంతో ఒ దశలో తెలుగుదేశం పార్టీ కనుమరుదైందన్న సంకేతాలు రాజకీయ విశ్లేషణలు పెద్ద ఎత్తున ప్రచారం అయ్యాయి. అయితే ముఖ్య నాయకులు పోయినా ఉన్న నాయకులతో పార్టీని కాపాడుకుటూ నాయకత్వ బాధ్యతలను భారంగానే మోస్తూ నమ్ముకున్న పార్టీ కార్యకర్తలకు వెన్నుదండగా నిలిచి ఎప్పటికైనా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందన్న ఎండమావు లాంటి ఆశలను కొనసాగిస్తూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సెంటిమెంట్ రాజకీయాలతో అధికారాన్ని చేజిక్కించుకున్న అదికార తెరాస పార్టీ తెలంగాణ వాదాన్ని వదిలేసి బీఆర్ఎస్ పార్టీగా మారడంతో ఆంధ్ర పార్టీగా విమర్శలు ఎదుర్కొననన తెలుగుదేశం పార్టీ తెలొంగాణలో తిరిగి ప్రస్తానాన్ని సాగించేందుకు మార్గం సుగమమైంది. కొత్తగా వైఎస్ఆర్ టీపీ పార్టీతో పాటు బీఎస్పీ పార్టీ కూడ పాదయాత్రలతో ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నం చేస్తున్న క్రమంలో బలమైన క్యాడర్ కలిగి నిస్తేజమైన పరిస్థితులలో కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను పునర్జీవం పోసేదిగా మారాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అందివచ్చిన ఈ అవకాశాన్ని, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎనినకల ముందస్తు వాతావరణంను చూపుతుండడంతో ఎట్టకేలకు తెలంగాణలో కూడా తమ కేడర్‌ని బలోపేతం చేస్తూ, పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు ఎన్నికలలో పోటీ చేసేందుకు అధినాయకత్వం సిద్దమైంది. ఈ క్రమంలో నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి ప్రణాళికలకు అధినాయకత్వం సిద్ధం కావడంతో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సందిగ్ధత పరిస్థితులకు తోడు పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకునే ఆశలో ఉన్న ఆశావాహులకు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించే వేదికగా మారనున్నదని రాజకీయ విశ్శేషకుల అభిప్రాయం.

## బహిరంగ సభకు భారీగా కదిలిన తెలుగుదేశం శ్రేణులు



బోనకల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ఖమ్మం పట్టణంలో బుధవారం భారీ బహిరంగ సభలో పాల్గొనటానికి చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న నేపథ్యంలో బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం శ్రేణులు భారీగా కదిలివెళ్ళాయి. బహిరంగ సభకు బయలుదేరిన వాహనాలను మండల అద్యక్షులు రావట్ల సత్యనారయణ, మండల ప్రధాన కార్యదర్శి మరీదు బరకయ్యలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం,డిసెంబర్ 21, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి సమీపంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొణిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన బొమ్మపాటి నాగేశ్వరరావు (43) కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని దశదిన కర్మలకు హాజరై తిరిగి కొణిజర్ల మండలానికి వెలుతున్న క్రమంలో  పాతర్లపాడు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొనగా నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న కుటుంబ సభ్యులకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని  గాయాలైన వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఖమనమం తరలించి మృతి చెందిన నాగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపునత చేస్తున్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మధిర, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపి జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను బుధవారం మధిరలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సీపి సేవాదళ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి చావల ఆజాద్ చంద్రశేఖం, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్ఆర్ జంక్షన్ వద్ద కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.  రాజన్న రాజ్యం సంక్షేమ పాలనను అందించడమే లక్ష్యంగా పరిపాలన నిర్వహిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని భవిష్యత్తులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు  రాజన్న పాలనను అందించేలా చూడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, సామిరెడ్డి ఎల్విరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం : వాసు

మధిర, డిసెంబర్ 21, ప్రభాతవార్త :



ఏసుక్రీసునత బోధనలు ప్రపంచానికి ఆదర్శమని కౌన్సిలర్ మల్లాది వాసు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న తెలుగు, బాప్టిస్ట్ చర్చిలో జరిగిన సేమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ అసూయ ద్వేషాలకు దూరంగా ఉండాలని, ప్రేమానురాగాలతో జీవించాలని ఏసుక్రీసునత బోధనలను బోదించాలని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీసునత చూపిన శాంతి మార్గంలో నడవాలని  కోరారు.

## బాల భారతిలో సెమీక్రిస్మస్

తల్లాడ డిసెంబర్ 21, ప్రభాతవార్త :



తల్లాడలోని బాల భారతి విద్యాలయంలో బుధవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. క్రీస్తుబోదనల గురించి విద్యార్థులు పాదర్ జాన్ బాలవివరించారు, కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ కోటగిరి ప్రవీన్, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, సిబ్బంది పాల్గొన్నారు

## క్రిస్మస్ బహుమతులు పంపిణీ



మధిర, డిసెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న క్రిస్మస్ బహుమతులు పంపిణీ బుధవారం మధిరలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాఆజు నిర్వహించారు. స్థానిక రెడ్డి గార్డెన్స్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రైస్తవ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించే గిఫ్ట్ ఫ్యాక్, దుస్తులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.  కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు  కేసీఆర్ పోరాటం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాంబబు, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫాస్టర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# క్రైస్తవులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

-క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా



ములకలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని, సర్వమతాలకు సమన్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ములకలపల్లి రైతువేదికలో ప్రభుత్వం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకగా అందించిన దుస్తులను ఆయన మండలంలోని క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నిమతాల వారికి ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తూ పండుగల సమయంలో కానుకలు అందిస్తూ వారి పండుగలను గౌరవిస్తుందన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ముందుగానే ప్రభుత్వం వారికి కానుకలు అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరభద్రం, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ మెహరామణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మండల కార్యదర్శి శెనగపాటి అంజి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## గుడిపాడు పీహెచ్‌సీలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

పాల్వంచ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు పట్టణ ఆరోగ్య కేంద్రంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ రంగాప్రసాద్, వైద్యాధికారి కే.అనీత, సూపర్‌వైజర్ నాగమణి, నోడల్ పర్సనల్ రామిరెడ్డి, సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

సుజాతనగర్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు స్థానిక నాయకులు ఆపన్నహస్తం అందించి ఆదుకుంటున్నారని, కాగా ఇటీవల సుజాతనగర్ మండలం నర్సింహాసాగర్ పరిధి గద్దెలబోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుగులోత్ రవికుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబానికి అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ. క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న వారికి పార్టీ నుంచి మంజూరైన రాజీవ్‌గాంధీ ప్రమాదబీమా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, మడిపల్లి శ్రీనివాసులు, ఎస్కే ఆబీద్, కరీంపాషా, కనసనబోయిన లక్ష్మణ్, నూనావత్ రమేష్, దారావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్‌కు ఎంపికైన క్రీడాకారుడిని అభినందించిన జీఎం

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రధాన కార్యాలయంలో జీఎం పర్సనల్ బసవయ్య తన ఛాంబర్‌లో జాతీయస్థాయి బాక్సింగ్‌కు ఎంపికైన క్రీడాకారుడిని అభినందించారు. ప్రకాశం స్టేడియంలో శిక్షణ పొందిన బాక్సింగ్ క్రీడాకారుడు సాయిరోహిత్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ వెల్ఫేర్ సాయి శ్రీనివాసరావు, సీనియర్ పీవోలు గట్టు స్వామి, సుశ్రుల్‌కుమార్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్లు సుందర్‌రాజ్, ఎంసీ పాస్‌నెట్, పీఏ వరప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింగరేణి డే కోసం ఉత్తమ ఉద్యోగులు ఎంపిక

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:





సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పోరేట్ ఏరియా లోని నలుగురు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. క్రమం తప్పకుండా విధులకు హాజరవుతూ బాధ్యతాయుతంగా నడుచుకుంటూ సింగరేణి సంస్థ అభివృద్ధి సాధించేందుకు కృషి చేసినందుకు గాను ఈ నలుగురిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. సెంట్రల్ వర్క్‌షాప్ ఆఫీస్ సూపరింటెండెంట్ బబిత, ఫిట్టర్ లక్ష్మీపతిరావు, కార్పోరేట్ ఎన్విరాన్‌మెంట్ అడిషనల్ మేనేజర్ రవికిరణ్, కార్పోరేట్ మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఎస్ఈ రాజశేఖర్‌లు ఎన్నికయ్యారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకల్లో వీరికి బహుమతులు, సన్మానం జరగనుందని ఏరియా జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు.

## ఈ నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి : జీఎం పర్సనల్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల రెన్యువల్ కోసం ఈ నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రమాణ్ సమీకృత పోర్టల్ ద్వారా సమర్పించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసిందని, ఇదే ప్రథమ సంవత్సరం అయినందువల్ల ఈ ఒక్కసారికి విశ్రాంత ఉద్యోగులు తమ వీలును బట్టి డిజిటల్ మాధ్యమంలో కానీ, లేదా ఇంతకు మునుపు ఉన్న పద్దతిలో కానీ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు. ఇప్పటి వరకు సర్టిఫికెట్ల సమర్పించని వారు వెంటనే తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలని సూచించారు.

## పేదోడి సంక్షేమాన్ని విస్మరిస్తే ఎర్రజెండా ఉద్యమిస్తుంది

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



పేదోడి సంక్షేమాన్ని విస్మరిస్తే ఎర్రజెండా ఉద్యమిస్తుందని, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కే వరకు విశ్రమించమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌ఫాషా అన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించే పాలకులకు గుణపాటం తప్పదని అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాసరావు, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, కొమారి హనుమంతరావు, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భూక్యా శ్రీనివాస్, ఫహీం, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో పల్నాటి ప్రశాంత్‌కుమార్‌కు సేవారత్న అవార్డు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



బహుజన సాహిత్య అకాడమీ ద్వారా ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని గుర్తించి వారి సేవలకు గాను అవార్డులు అందజేయడం జరుగుతుంది. 2022 సంవత్సరానికి గాను సింగరేణి ఉద్యోగి, జాతీయ వినియోగదారు, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పలు స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు చేస్తున్న పల్నాటి ప్రశాంత్‌కుమార్‌ను ఇటీవల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర 6వ సదస్సులో బీఎస్‌పీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందాడి సంజీవరావు పాల్గొన్నారు.

## జిల్లాలో మైనార్టీ రుణాల యూనిట్లు పెంచాలి

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

మైనార్టీ కార్పోరేషన్ అందిస్తున్న రుణాలలో జిల్లాకు యూనిట్లను 70 నుంచి 500 వరకు పెంచాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. గతంలో 5 లక్షల యూనిట్లు కేటగిరి 2 కింద అందించేవారని ప్రస్తుతం వాటిని రద్దు చేసినందున దానిని పునరుద్దరించాలని, రేషన్ కార్డును మినహాయించి ఆదాయ ధృవీకరణ పత్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్‌ఖాన్, సర్వర్ మియా, ఇమ్రాన్ ఖాన్, మునిరుద్దీన్, ఆసీఫ్ పలువురు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ టి.శ్రీకాంత్, వర్క్‌షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలును నిర్వహించారు. ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, డీవైజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్‌లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఉద్యోగులందరూ కులమతాలకు అతీతంగా అన్ని పండుగలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌వో రమణారెడ్డి, అధికారులు బోడా శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, జేపీ కుమార్, ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, అల్లి విల్సన్, రూపట్ కుమార్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు పుట్టుకే ఒక శాంతి సందేశం... ఆయన జన్మతోనే ప్రపంచ శాంతి

**- పాస్టర్లే దైవదూతలై ప్రపంచ నలుమూలల ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి సందేశాన్ని అందిస్తున్నారు**

**- హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:* క్రీస్తు పుట్టుకే ఒక శాంతి సందేశం... ఆయన జన్మతోనే ప్రపంచ శాంతి నెలకొందని జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలోని జనహిత ప్రాంగణంలో బుధవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హైదరాబాద్ వైఎంసీ అధ్యక్షుడు జయకర్ డానియేల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. నల్గొండ డీఎంహెచ్‌వో కొండల్‌రావు అధ్యక్షుడిగా వ్యవహరించారు. క్రైస్తవ సోదరులు క్రీస్తుని కొనియాడుతూ సంగీత విభావరి నిర్వహించారు. పలువురు పాస్టర్లు క్రీస్తు శాంతి సందేశాన్ని అందించారు. ఈ




సందర్భంగా జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... క్రీస్తు పుట్టుకే ఒక శాంతి సందేశం అని, ఆయన జన్మతోనే ప్రపంచ శాంతి నెలకొందని కొనియాడారు. ఆయన చూపిన మార్గం ప్రపంచం మొత్తం అనుసరించదగిందని కీర్తించారు. ఆయన చూపించిన ప్రేమ శాంతి మార్గంలో అందరూ నడవాలని ఆకాంక్షించారు. పాస్టర్లే దైవదూతలై ప్రపంచం నలుమూలల ఏసుక్రీస్తు యొక్క ప్రేమ, శాంతి సందేశాన్ని అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే వేదికపై జనవరి ఏడో తేదీన డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్‌మేళాలను ఉద్దేశించి మాట్లాడుతూ... 100కు పైగా ఎంఎన్‌సీ కంపెనీలను మన కొత్తగూడెంలో నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలని సంకల్పంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్క నిరుద్యోగి ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో క్రైస్తవ సోదరులు నిర్వహించే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటానని క్రైస్తవ సోదరులు తనను ఆశీర్వదించాలని ధన్యవాదాలు తలెఇయజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మతపెద్దలు, పాస్టర్లు పాల్గొన్నారు.




## గర్భిణీలకు ఆరోగ్యలక్ష్మీ భోజనం

*చంద్రుగొండ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీకి హాజరైన గర్భిణీలకు మద్యాహ్నం సమయంలో ఆరోగ్యలక్ష్మీ భోజనాన్ని అందించారు. ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌస్టికాహారం కలిగిన భోజనాన్ని తీసుకోవడం వల్ల గర్భిణీలు మరింత ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. పోకలగూడెం సెక్టార్‌లోని 32 మందికి వీటిని అందించారు. ప్రోటీన్, మినరల్స్, విటమిన్లు కలిగిన పోషకాహారం ద్వారా అందించే రక్తహీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రిషన్ కిట్ల లక్ష్యమని వైద్యుల సూచించారు. సీడీపీవో నిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్ శకుంతల రాణి, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, హిమాం, పద్మ, పీహెచ్‌సీ డాక్టర్ వెంకట్ ప్రకాష్, అంగన్‌వాడీ టీచర్లు గోపాలలక్ష్మీ, విజయ, మంగమ్మ, గోపమ్మ, రజిని, మణి, రావికంపాడు, గానుగపాడు, పోకలగూడెం టీచర్లు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన నాయకులు

*జూలూరుపాడు, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:* ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు మండలం నుంచి తెదేపా శ్రేణులు బుధవారం బయల్దేరి వెళ్లారు. ముందుగా ప్రధాన రహదారి పక్కన ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో కార్యకర్తలు తెలుగుదేశం జిందాబాద్... బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు యల్లంకి కృష్ణయ్య, సీనియర్ నాయకుడు రోకటి రంగారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్ నారాయణ, చలమల గోవిందు, నున్నా రాశారావ్, పుల్లయ్య, నేరెళ్లకుంట్ల శ్రీనివాసరావు, ఎలబాక శ్రీనులు పాల్గొన్నారు.



## సర్పంచ్ దీక్షకు సంఘీభావం తెలిపిన ఎడవల్లి

*పాల్వంచ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుూత... పంచాయతీకి కేటాయించిన నిధులు ఎమ్మెల్యే దుర్వినియోగం చేరస్తున్నాడని, పంచాయతీలో నిధులు కూడా ఎమ్మెల్యే ఎవరు తనకు అనకూలంగా ఉంటే వారికే కేటాయించడం దుర్మార్గమైన చర్య సర్పంచ్‌ల పరిస్థితి బిచ్చగాళ్ల కంటే దారుణంగా తయారైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల రమేష్, కొండ వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లను అందజేసిన ఎంపీపీ

*చుంచుపల్లి, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*




మండలంలోని పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఎంపీపీ బాదావత్ శాంతి చేతుల మీదుగా న్యూట్రిషన్ కిట్లను అందించారు. అదే విధంగా ఏఎన్ఎంలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కళావతి, జగదాంబ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, డాక్టర్ వాణి, సీడీపీఎ, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఉప సర్పంచ్ సంతోష్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ పంపిణీలో రగడ

**- అధికార పార్టీ కార్యక్రమమా.. లేక ప్రభుత్వ కార్యక్రమమా?**

**- ప్రోటోకాల్ పాటించని వైద్యుడు**

**- వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెడ్పీటీసీ**

*చంద్రుగొండ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో రగడ చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందించే కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. అందులోనే భాగంగా స్థానిక డాక్టర్ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి గాను ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి తప్పనిసరిగా ప్రజా ప్రతినిధులు రాకుండానే మండల అధికారి పార్టీ



నాయకులతో అది ప్రోటోకాల్ లేని వారిని స్టేజిపైన కూర్చోబెట్టి న్యూట్రిషన్ కిట్లను అందేయడం చూసిన జెడ్పీటీసీ వెంకటరెడ్డి, డాక్టర్ వెంకటప్రకాష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమన్నా అధికార పార్టీ కార్యక్రమమా, లేక ప్రభుత్వ కార్యక్రమమా అంటూ కనీసం ప్రోటోకాల్ లేని వారిని స్టేజిపైకి ఎలా ఆహ్వానించి వారితో కార్యక్రమం చేస్తున్నారు. అంటూ ఆగ్రహించడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అక్కడ ఉన్న వారంతా ఆశ్చర్యపోయి అసలు ప్రోటోకాల్ లేని వారిని ఎలా స్టేజి ఎక్కించారంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... స్టేజిపై ఉన్న ఇద్దరు వ్యక్తులను ఏ ప్రోటోకాల్ ద్వారా స్టేజిపైకి పిలిచారని, డాక్టర్ నిలదీయడంతో డాక్టర్‌కు మద్దతుగా అధికార పార్టీ నాయకులు మీకు కూడా మర్యాద పూర్వకంగానే కూర్చోమన్నారుగా అంటూ డాక్టర్‌కు వంత పలకడం చూస్తే ఈ కార్యక్రమం నిజంగానే అధికార పార్టీది అనిపిస్తుందని తెలుస్తుంది. ఏది ఏమైనా డాక్టర్ కంటే అనుభవం లేదు మండల అభివృద్ధి అధికారికైనా కూడా తెలియదా అంటూ వారిని నిలదీశారు. ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బెదిరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇంకా విచిత్రం ఏందంటే మీడియా కూడా సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వారు సైతం డాక్టర్‌పై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీవో తులసీరాం, జిల్లా కో ఆప్షన్ మెంబర్ రసూల్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, శంకరమ్మ పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

*జూలూరుపాడు, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు రక్తహీనతను తగ్గించేందుకు ఏర్పాటు చేసిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ లావుడ్యా సోనీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 95 మంది గర్భిణీలకు కిట్లను అందజేశారు. అనంతరం 17 మంది ఏఎన్ఎంలకు చీరెలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, తహసీల్దార్ లూథర్ విల్సన్, సర్పంచ్ గుండెపిన్ని విజయ, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ రత్నకుమార్‌లు పాల్గొన్నారు.



# గర్భిణిలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

## -ముఖ్యఅతిథిగా ఎంపీపీ గుమ్మడిగాంధీ

పినపాక ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ మహిళలకు రక్తహీనత లాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తల్లి బిడ్డలు క్షేమంగా ఉండి సుఖ ప్రసావం జరగడం కోసం, శిశుమరణాలు తగ్గించే ప్రయత్నంలో భాగంగా కేసీఆర్ న్యూట్రిషన్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జనంపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఎంపీపీ గుమ్మడి గాంధీ చేతుల మీదుగా బుధవారం గర్భిణీ మహిళలకు కేసీఆర్ న్యూట్రిషన్స్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గర్భిణీ మహిళలు వారి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వం అందించే కిట్లను ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రసాద్, ప్రోగ్రాం సబ్ యూనిట్ అధికారి పోలెబోయిన కృష్ణయ్య, వైద్యాధికారి శివకుమార్, వెంకటేశ్వర్లు, స్థానిక సర్పచ్ గొగ్గలి నాగేశ్వరరావు, తోగ్గుడం ఎంపీటీసీ చింతపంటి సత్యం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుల కొలేటి భవానిశంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, బుల్లిబాబు, పిఏసిఎస్ అధ్యక్షుడు రవిశేఖర్ వర్మ, సర్పంచులు కృష్ణంరాజు, శంకర్, బడిషా, మహేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి క్షేమం..బిడ్డ సురక్షితం

## కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు గర్భిణులకు వరం

కరకగూడెం,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు ప్రవేశ పెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టును సద్వినియెగం చేసుకోవాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు.బుధవారం కరకగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందచేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రక్తహీనతతో బాదపడుతున్న గర్భిణీల కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టును ప్రవేశ పెట్టడం జరిగిందని,బిడ్డ రక్షణకోసం కేసీఆర్ కిట్,తల్లి సంరక్షణకోసం న్యూట్రిషన్ కిట్ తల్లి బాగుంటే ఇళ్లు బాగుంటుందని,పిల్లలు బాగుంటే భావితరం బాగుటుందని,ఆలోచించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఈ పథకాలను ప్రారంభించారని అన్నారు.గర్భిణీలు ఈ ఆవకాశాన్ని సద్వినియేగం చేసుకోవాలని కోరారు.పిహెచ్‌సీ వైద్యులు డా.బైరిశెట్టి దుర్గానరేష మాట్లాడుతూ పిహెచ్‌సీ పరిధిలో 86 మంది గర్భిణులు ఉన్నారని అందులో అర్హత కల్గినవారు 72 మంది కాగా బుధవారం 31 మందికి కిట్లను అందజేశామని మిగిలివారికి కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊకే రామనాథం,అరెం సాంబ,ఎంపీటీసీ శైలజ,కొంపెల్లి పెదరామలింగం,గొగ్గలి నర్సయ్య అక్బర్ పోగు వెంకటేశ్వర్లు తధితరలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:

మణుగూరు మండలం కూనవరం పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారితో కలిసి శంకుస్థాపనలు బుధవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ ఏనిక ప్రసాద్, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, పాకాల రమాదేవి, ప్రజాప్రతినిధులు గుడిపూడి కోటేశ్వరరావు, తాటి సరిత, మచ్చ సమ్మక్క, కలగూర శంకర్, మడి వీరన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరమానందభరితంగా ముక్కోటి ఏర్పాట్లు చేయాలి

## - రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రత పెంచాలి

## - రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



పరమానందభరితంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, భారత రాష్ట్రపతి పర్యటనపై అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఉత్సవాలు విజయవంతం చేయాలని అన్నారు., జనవరి 1న తెప్పోత్సవం, 2న ఉత్తరద్వారదర్శనం కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా సైన్‌బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 28న రాష్ట్రపతి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, భక్తులు సేద తీరేందుకు షామియానాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాలను పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటుతో పాటు పారిశుధ్య పనులు నిర్వహించాలని, పట్టణాన్ని జోన్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. భక్తులకు లడ్డూ ప్రసాదాలు సలువుగా తీసుకునేఉ విధంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఆలయంలో సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఏఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో శివాజీ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, అనిన శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

## -బొగ్గు ఉత్పత్తిలో రికార్డులు సృష్టించాలి

## -మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్ అండ్‌పా) ఎస్.చంద్రశేఖర్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:

యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ నిర్దేశిత వార్షిక లక్ష్య సాధనను అధిగమించాలని, మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో రికార్డులు సృష్టించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్‌అండ్ పా) ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఆయన ఈ పర్యటనలో భాగంగా తొలుత పీకేఓసీ-2 గని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, సరఫరాను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గని బొగ్గు అధిక ఉత్పత్తిలో యావత్ సింగరేణిలోని ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డులు సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి, పీవో లక్ష్మీపతిగౌడ్, వీరభద్రుడు, రాంబాబు, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యత

## -మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్టియన్లకు దుస్తుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:



అన్ని మతాలకు రాష్ట్ర ప్రభుత్వం సత ప్రాధాన్యత ఇస్తుందని, క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు సంతోషాలతో జరుపుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు కానుకగా ఇచ్చే దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, అద్భుతమైన పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, తహసీల్ధార్ కె.నాగరాజు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలని సీపీఐ ధర్నా

అశ్వాపురం,డిసెంబర్21,ప్రభాతవార్త.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను నురవేర్చాలని డిమాండ్‌చేస్తూ బుధవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ చేపట్టి,తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పెట్రోలు,డీజిల్,గ్యాస్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు పెంచుతుందని,రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని రైతు రుణమాఫీ,డబుల్




బెడ్‌రూమ్ ఇండ్లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని,స్వంతస్థలంలో ఇండ్లు నిర్మించుకునేవారికి 6లక్షల రూపాయలు ఇవ్వాలని,అర్హులందరికి దళితబంధు వర్తింపజేయాలని,వృద్యాప్య వితంతు ఫించన్లు వెంటనే అందజేయాలని,పొడు భూములకు పట్టాలు జారీ చేయాలని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ వి సురేష్‌కుమార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయకార్యదర్శులు మేలవరపు సురేందర్‌రెడ్డి,రాయపూడి రాజేష్,ఎడెల్లి కమలాకర్,టెలిఫోన్ శ్రీనివాస్,ఈనపెల్లి పవన్‌సాయి,దండి నాగేష్,అక్కినపల్లి నాగేంద్రబాబు,తోట వెంకటనర్సయ్య, రెడ్డిబోయిన వెంకన్న, బేతం ప్రభాకర్,పొడియం నాగేశ్వరరావు,ఊకె వెంకటేశ్వర్లు,అమీర్దా సర్పంచ్ బండ్ల సీతమ్మ,మహిళా సమైక్య కార్యకర్తలు తెల్లం వెంకటరమణ,తేజావత్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటీలో టాస్క్ ఆధ్వర్యంలో ముగిసిన ఎమ్‌బిఏ విద్యార్థుల టాలి శిక్షణ

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*

ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఎమ్‌బిఏ విద్యార్థులకు 3రోజులుగా కొనసాగుతున్న టాలి శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.... ఎస్‌బిఐటీలో ఎమ్‌బిఏ విద్యార్థులు బిటెక్ విద్యార్థులతో పోటీ పడి బహుళజాతి కంపెనీలలో నియామకాలు సాధిస్తున్నారని తెలిపారు. దీనికి తాము అందిస్తున్న ఇటువంటి శిక్షనా కార్యక్రమాలే కారణమన్నారు. ప్రస్తుతం దేశంలో జీఎస్‌టీ ఆధారిత టాలి వ్యక్తుల కొరత తీవ్రంగా ఉందని, దీనిలో విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి మెరుగుపరిచేందుకు వారికి ఇలాంటి శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలు వారికి భవిష్యత్‌లో ఎంతగానో



ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి మాట్లాడుతూ.... విద్యార్థులు కళాశాల అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, టాస్క్ శిక్షకుడు రామకృష్ణ, కళాశాల డైరెక్టర్‌లు డా॥ ఎవివి శివ ప్రసద్, డా॥ జి సుభాష్‌చందర్, జి ప్రవీణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, డా॥ రవీందర్, డా॥ రామకృష్ణ, టీపీవోలు, ఎ మల్లికార్జున్, ఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.




## స్తంబాద్రి ట్రేడ్ ఫైర్ ఫెస్టివర్ ఎగ్జిబీషన్ స్టాల్స్ ప్రారంభం

**నగర మేయర్ పునుకొల్లు నీరజ**

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*



ఖమ్మం కార్పోరేషన్ పరిదిలో గల 44వ డివిజన్ పెవిలియన్ గ్రౌండ్‌లో స్తంబాద్రి ట్రేడ్ ఫైర్ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ఎగ్జిబీషన్ స్టాల్స్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రత్యేకంగా దుబాయ్ సీటీ, ట్వీన్ టవర్స్, లండన్ బ్రిడ్జి, గ్లోబ్, సెల్ఫీపాయింట్ ఏర్పాటు చేశారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే నిర్వహిస్తారని తెలిపారు. పిల్లలకు, పెద్దలకు అందరూ ఆహ్లాదంగా సంతోషంగా గడపటానికి ఏర్పాటు చేసిన ఎగ్జిబీషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నుండి జనవరి 30వ తేదీ వరకు ఎగ్జిబిషన్ నడుపుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఉప మేయర్ ఫాతిమా, తుమ్మ అప్పిరెడ్డి, బాలశౌరి, వాసు, అచ్చుయ్య, శ్రీనాధు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-మణుగూరు తహసీల్ధార్ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా**

**-మణుగూరు పట్టణంలో ర్యాలీ**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:*

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మణుగూరు పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన, తహసీల్ధార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని కౌలు రైతులకు అమలు చేయాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వికలాంగులకు ఫించన్లు రూ. 6వేలకు పెంచాలన్నారు. అనంతరం మణుగూరు తహసీల్ధార్ కె.నాగరాజుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, కార్యదర్శి జంగం మోహన్‌రావు, సోందె కుటుంబరావు, సర్వర్, వీరయ్య, వీరస్వామి, తోట రమేష్, సత్యనారాయణ, పాయం లక్ష్మయ్య, బాడిష సతీష్, వెంకటేశ్వర్లు, వీరమ్మ, రాజబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌లకు ఐఎల్‌ఏ శిక్షణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నర్సాపురం రైతు వేదిక వద్ద నర్సాపురం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లకు ఐఎల్‌ఏ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో సలోమి మాట్లాడుతూ .. బలహీనమైన నవజాత శిశువులను గుర్తించి వారికి తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను తల్లులకు వివరించాలని, అనుబంధ ఆహారం ఎప్పటి నుండి అలవాటి చేయాలి, ఎలాంటి ఆహారం పెట్టాలి, బరువులు, ఎత్తులు ఎలా తీయాలి అనే విషయాలను తెలియజేయాలని, దీనిపై అంగన్‌వాడీ టీచర్‌లకు శిక్షణ కల్పించారు. సూపర్‌వైజర్‌లు, సావిత్రి, మాణిక్యమ్మ, చంద్రకళ, సహాన, పోషణ అభయాన్ ప్రతినిధి మౌనిక, పాల్గొన్నారు.

## త్రివేణిలో గణిత వారోత్సవ సంబురాలు

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*

శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకుని గత వారం రోజులుగా పాఠశాలలో గణితంకు సంబందించిన వివిధ పోటీలను నిర్వహించామని డైరెక్టర్ డా॥ వీరేంద్రచౌదరి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... క్విజ్, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలకు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి,



కృష్ణవేణి విద్యా సంస్థల అధిపతి వై వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జి ముస్తాఫా, ఐఐటీ ఇన్‌చార్జీ అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జి చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జీ సందీప్, ఉపాధ్యాయబృందం విద్యారినదని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమర్థపు మురళీ జన్మదినోత్సవ వేడుకలు



*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*

మనస్సున్న మారాజు మనస్సు, మమత, ఆత్మీయతల కలగలుపు మురళజ అన్న జన్మధినోత్సవం సందర్భంగా 24వ డివిజన్‌లో ఆయన పుట్టినరోజు వేడుకలు బుధవారం అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు, కమర్తపు మురళి అబిమానులు బాణాసంచా కాల్చి, కేకులు కట్ చేసి చిన్నారులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ... డివిజన్‌లో ప్రతి చిన్న కార్యకర్త వద్ద నుంచి మొదలుకొని అందరిని కలుపుకొని వెళ్ళే మనస్సున్న మహారాజు మా అన్న కమర్తపు మురళజ అని ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకుంటూ ఉన్నత పదవులను అలంకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డా॥ కూరపాటి ప్రదీప్, మైనార్టీ సెల్ నగర కోశాధికారి శంషుద్దీన్, గోలి రామారావు, శేషగిరి బాబు, సురేష్‌బాబు, శ్రీకాళ శ్రీనివాస్, భీమిలిపల్లి ఉపేందర్‌రావు, అసలం, గోజే వీరన్న, ఇలియాస్, నాగలక్ష్మి, రామలక్ష్మి, రాధక్క, కవిత, జవాన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా 19వ డివిజన్‌లో పర్యటన

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*

మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా 19వ డివిజన్ పరకముక్కల కాలనీలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైనేజ్‌ను త్వరగా నిర్మించవల్సిందిగా ఎఈ సతీష్‌ని డీఈ ధరణిని ఆదేశించారు. డివిజన్ 19లో పర్యటించి ఇంకేమన్న సమస్యలున్నాయా...? మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయా...? రావడం లేదా అని అక్కడ ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. 20,21వ డివిజన్‌లో పర్యటించి అక్కడ నిర్మాణంలో ఉన్నటువంటి నిర్మాణం జరుగుతున్నటువంటి డ్రైనేజ్ కాల్వలను పరిశీలించరారు. నాణ్యత, నీటి ఫ్లూటింగ్ సరిగా ఉన్నదా...? లేదా...? అన్నది పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ధరణి, ఎఈ సతీష్‌లు పాల్గొన్నారు.



## రేపు పీజీ కోర్సుల స్పాట్ అడ్మిషన్లు

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*

స్థానిక ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో గల పలు పీజీ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకి నేడు కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఏ తెలుగు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, ఎంకాం,ఎంఎస్‌సి ఫిజిక్స్,కెమిస్ట్రీ,జువాలజీ, బోటనీ,కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో చేరడానికి అవకాశం ఉందని వెల్లడించారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

## తొలి మెట్టుతోనే విద్యార్థుల సామర్థ్యాల సాధన సాధ్యం

**-జిల్లా విద్య పర్యవేక్షకులు నాగరాజశేఖర్, ఎస్‌కె సైదులు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:*

తొలి మెట్టుతోనే విద్యార్థుల సామర్థ్యాల సాధన సాధ్యమని జిల్లా విద్య పర్యవేక్షకులు నాగరాజశేఖర్, సైదులు అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు డివిజనల్ లెవల్ తొలిమెట్టు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమారసీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు పేరిట ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సాధించాలనే లక్ష్యంతో తొలిమెట్టు అమలు చేస్తుందని, ఆగస్టు 15 నుండి ప్రారంభమైన తొలి మెట్టు అమలు రెండు విడతలుగా జిల్లాలో పాఠశాలలను సందర్శించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరస్వామి, నోడల్ ఆఫీసర్లు జి.నాగశ్రీ, ఎదుసింహరాజు, పటేల్ లక్ష్మీనారాయణ, శ్రీలత, ప్రేమ్‌సాగర్, డీఆర్‌పీలు కోటేశ్వరరావు, రవికుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-రూ.10 లక్షల ఆర్థిక సహాయం,**

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

**-ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి**

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో గత 20 సంవత్సరాలు డైలీ వైజ్ వర్కర్‌గా పనిచేస్తూ గడ్డంపల్లి గ్రామానికి చెందిన సోలం రమణ మంగళవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న జీతాలతో పాటు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశా లలో పనిచేస్తూ మృతి చెందిన సోలం రమణ కుటుంబానికి రాష్ట్ర ప్రభు త్వం రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేసి, మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఐఎఫ్‌టియు తరపున డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా ప్రాణిక్ హీలింగ్ సంస్థ

**నర్సంపేటలో కాలనిలో దోమతెరల పంపిణీ**

కరకగూడెం,ప్రభాతవార్త:



నిరుపేద ప్రజలకు ఏదో ఒకరూపంలో సమజసేవ చేయడమే ప్రాణిక్ అక్ష్యమని ఆసంస్థ సభ్యులు, గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా అన్నారు. బుధవారం కరకగూడెం మండల పరిధిలోని నర్సంపేట ఎస్సీకాలని వాసులకు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ఎక్కుగా ఉన్నకారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని నిరుపేదలకు ప్రాణిక్ హీలింగ్ సంస్థ అండగా ఉంటుందని బుధవారం గ్రామంలో 50 దోమ తెరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందజేత

అశ్వాపురం,డిసెంబర్21,ప్రభాతవార్త.

రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి మణికంఠరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ ముత్తినేని సుజాత చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణికంఠరెడ్డి మాట్లాడుతూ తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యంకోసం ప్రభుత్వం కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలు సత్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ ,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్ర ం,ఎంపీటీసీ కందుల దుర్గాభవాని, గర్భిణీలు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన విప్ రేగా

**-బాధిత కుటుంబాల పరామర్శ**

పినపాక ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మండలంలో బుధవారం పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన పలువురు బాధితులను స్వయంగా కలిసి పరామర్శించారు. మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన సోలం రమణ(52) ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో వర్కర్‌గా పనిచేస్తూ గుండెపోటుతో మంగళవారం మరణించింది. విషయం తెలుసుకున్న రేగా మృతురాలి భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లారం పంచాయతీ చినరాజుపేట గ్రామనికి చెందిన ఊసం విష్ణు(22) విద్యుత్ షాక్‌కు గురయ్యి ఇటీవల మృతిచెందాగా దశదిన ఖర్మలకు హాజరయ్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్షుడు రవిశేఖర్ వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలేటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, ముక్కు వెంకట నర్సారెడ్డి, బిసి సంఘ నాయకులు ఎగ్గడి శ్రీరామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్‌నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

**-కాంగ్రెస్ పార్టీ మండల**

**అధ్యక్షులు గురిజాల గోపి**

మణుగూరు రూరల్,డిసెంబర్ 21 ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుడు 24గంటలు ప్రజా సేవచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పేరున గొప్ప వైద్యులు శంకర్‌నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురిజాల గోపి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఉద్యమ సమయంలో వందల కేసులు తనపై మోపిన అదరక,బెదరక ప్రజల కోసం ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి శంకర్‌నాయక్ అని అలాంటి వారిపై దుర్భాషలాడటం చందా సంతోష్ స్థాయికి తగదన్నారు. కనీసం వార్డ్‌నంబర్‌గా కూడ గెలవలేని వారు ప్రజా సేవకై అంకితమైన శంకర్‌నాయక్‌పై అవాకులు చవాకులు పేలితే నియోజకవర్గంలో తిరనివ్వమని హెచ్చరించారు. డిసిసి పొదెం వీరయ్యపై పూర్తి అభిమానం ఉందని ఆయన వద్ద దొంగలు తయారయ్యారని డిసిసికి తాము వ్యకిరేకం కాదన్నారు. నూతన సంవత స్రం 2023 జనవరి 26 లోపు నియోజకవర్గ స్థాయిలో ఇన్‌చార్జిని పిసిసి రేవంత్ రెడ్డి నియమిస్తారని ఆ ఇంచార్జీ సమక్షంలో మండల అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అంత వరకు మాజీ టౌన్ అధ్యక్షుడిగా పిరినాకీ నవీన్. మండల అధ్యక్షుడిగా తాను కొనసాగు తుందన్నారు. ముక్కెర లక్ష్మణ్, నూరుద్దీన్, షరీఫ్, రవి, సతీష్, కిరణ్ మోహన్, మనోజ్, కొమరం సైదులు,వంశీ కృష్ణ, పాల్గొన్నారు.

## బేషరతుగా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలి



అశ్వాపురం,డిసెంబర్21,ప్రభాతవార్త.

ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కాంగ్రెస్ మండల కమిటి డిమాండ్ చేసింది. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటీపీ విధానానికి స్వస్తి చెప్పాలని, భూమి కౌలుకిచ్చినతను ఎక్కడో విదేశాలలోవుంటే ఓటీపీ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రైతులు రోజుల తరబడి ధాన్యం ఆరబోస్తున్నా తేమశాతం రాలేదనడంతో 15రోజులకు పైబడి రైతులు కల్లాలలోనే పడిగాపులు కాస్తున్నారని, కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకాన్ని ఆధారం చేసుకొని లావాదేవీలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, బచ్చు వెంకటరమణ, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హరిత గృహాలు ఆరోగ్యానికి నిలయాలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:

అత్యుత్తమమైన హరితగృహాలు ఆహ్లాదానికి, ఆరోగ్యానికి నిలయాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ అన్నారు. ఆయన బుధవారం సింగరేణి సంస్థ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏరియా అధికారులతో కలిసి హరిత గృహాలను పరిశీలించారు. మాట్లాడుతూ సింగరేణి కాలనీల్లో ఉద్యోగుల నివాసాలు పచ్చదనం, పరిశుభ్రతతో ఆహ్లాదాన్ని పంచే విధంగా ఉన్నాయని, హరిత వికాసం పట్ల సింగరేణీయులకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందన్నారు. ఈ నెల 23న ఉత్తమ హరిత గృహం పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతు ందని ఆయన తెలిపారు. పర్సనల్ ఆఫీసర్ వీ.రామేశ్వరరావు, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ కాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల యూనైటెడ్ క్రిస్టియన్ అసోషియేషన్ 2023 న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సిహారావు, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-మణుగూరు ఏరియా**

**సేవా అధ్యక్షురాలు సునిత**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు సునిత అన్నారు. ఆమె బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి సంస్థ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. మహిళలు క్రీడలు, వృత్తి విద్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి డి.అనిత, వెల్ఫేర్ ఆఫీసర్ డి.నరేష్, టీబీజీకేఎస్ నాయకులు డి.వీరభద్రయ్య, సేవా కార్యదర్శి షాకీరా బేగం, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



# తల్లి-బిడ్డ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
తల్లీబిడ్డల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ల పంపిణీని ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని స్త్రీ శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గర్భిణీ స్త్రీలలో ఎదురయ్యే సమస్యను ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గొప్ప పథకాన్ని తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కిట్ వల్ల గర్భిణీ స్త్రీలకు రక్తహీనత సమస్య ఎదురవ్వకుండా ఉపయోగపడుతుందని వివరించారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం అయిన మహిళలకు కేసీఆర్ కిట్ పంపిణీ చేసిన రాష్ట్ర



ప్రభుత్వం నేడు బిడ్డ పుట్టక ముందు నుంచే తల్లి గర్భంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు ప్రొటీన్లతో కూడిన కిట్ అందించడం గొప్ప విషయమన్నారు. నేడు తల్లి గర్భంలోని బిడ్డ రేపటి భవిష్యత్ తరాలలో ఎటువంటి సమస్యలకు ఎదురవ్వకుండా ఉండేందుకు ఈ యొక్క కిట్ ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కిశోర్-లక్ష్మి దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ఎమ్మెల్యే హరిప్రియ డాక్టర్ దంపతులకు అందజేశారు. అనంతరం ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న మహిళలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, సింగరేణి గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ హర్షవర్ధన్, గైనకాలజిస్ట్ డాక్టర్ సింధు, డీపీఎంవో అన్న మేరి, డెంటిస్ట్ డాక్టర్ సిరిష్మా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, పీవీ కృష్ణారావు, వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆజామ్, ఖమ్మంపాటి రేణుక, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, ఎస్కే యాకూబ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు వరం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
గర్భిణిలో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణికి శ్రీకారం చుట్టిందని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. బుధవారం సులానగర్ ప్రాథమిక కేంద్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ





సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లు గర్భిణులకు వరం లాంటిదని పేర్కొన్నారు. బిడ్డ సంరక్షణ కోసం ఇప్పటికే కేసీఆర్ కిట్ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం, తల్లి సంరక్షణకోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. గర్భిణి స్త్రీలలో రక్తహీనత ,అనేక పోషకాహారాల లోపాలను అధిగమించడానికి గ్రామీణ ప్రాంతాలలో మహిళల్లో ఈ లోపాలు అధికంగా ఉండటం వలన జిల్లాలో ముందుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రక్తహీనత పోషకాహార లోపం వల్ల మాతృ,శిశు మరణాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుంది కాబట్టి దీనిని తక్షణం నివారించడం కోసం ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని దినిని సద్వినియోగం చేసుకోవాలని గర్భిణిస్త్రీలకు కోరారు. ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సమాజంలో ఆరోగ్యంగా ఉటుందని ప్రతిఒక్క మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఆనంతరం ఏఎన్ఎంలకు చీరలను పంపిణి చేసి, యూని షేడ్ కేర్ ఇండియా ఆర్గనైజేషన్ వారి వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, మండల రెవెన్యూ అధికారి కె.వి శ్రీనివాసరావు,మండల వైద్యాధికారి మెంతిన విద్యాసాగర్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటిసిలు,మండల కోఆప్షన్ మౌలాన, సర్పంచులు మాలోత్ సురేందర్, మాలోత్ రాజేందర్, అజ్మీర బుజ్జి , సిడిపివో మంగతార, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీతమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు పోరండ్ల



శ్రీనివాస్, నాగబండి వెంకటేశ్వర్లు, గుజ్జా విజయ, వీసం శకుంతల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆనురాధ, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు దళపతి శ్రీనివాసరాజు, బానోత్ రామనాయక్,చీమల సత్యనారాయణ,జాటోత్ నరేష్, పాపానాయక్, బానోత్ రవి, వైద్యసిబ్బంది హెల్త్ ఆసిస్టెంట్ రమేష్, సిబ్బంది, గర్భిణి స్త్రీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని తహాశీల్ధార్ కార్యాలయ ఆరవణంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ఆనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్ధార్‌కు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని, అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూం, ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పోడు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికి వృద్దాప్య వితంతు ఒంటరి మహిళలకు 3వేల రూపాయలు, వికలాంగులకు 6వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కొత్త పింఛన్లు వెంటనే అమలు చేయాలని , మండల పరిధిలో కోతులు, కుక్కల బెడద నివారించాలని, మీషన్ భగీరథ త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్, మండల కార్యవర్గ సభ్యులు అయిత శ్రీరాములు, తేజావత్ మధు, వి. సతీష్, జి. రాజు, వంశీ, దుర్గాసాయి, ప్రసాద్, వి. శివ. జి.సోని. ఏ. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి సేవా సమితి ఇల్లెందు ఏరియా ద్వారా మాతా రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదిక్ వారి సౌజన్యంతో జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో బుధవారం డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మహర్షి మాట్లాడుతూ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, పక్షవాతం, చర్మ వ్యాదులు, ఎయిడ్స్, అన్ని రకాల క్యాన్సర్, దీర్ఘకాలిక వాద్యులను పరీక్షించి నామమాత్రపు రుసుముతో మందులు ఇస్తున్నామని తెలిపారు. వివిధ సమస్యలతో వచ్చిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను పరీక్షించి మందులు ఇచ్చారు.




## కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ



**గుండాల, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను బుధవారం ఎంపిపి ముక్తి సత్యం గర్భిణీ స్త్రీలకు అందజేసారు. ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి వారికి పోషకాహార స్థాయిని పెంచడానికి ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లను అందజేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కిట్‌లో హార్లిక్స్, ఐరన్ సిరప్, ఖర్జూరం, నెయ్యి, ఆల్బండజోల్‌మాత్ర, కప్పు వస్తువులను బాస్కెట్‌తో అందిస్తున్నారని వైద్యుల సలహాలు సూచనలు పాటించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరం సీతారాములు, ఉపేందర్, రమేశ్, భువనేశ్వరి, పద్మ పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**గుండాల, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
హమాళీ కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ఎంపిపి ముక్తి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వ బుధవారం ఐఎఫ్‌టియు అనుబంధ హమాళీ సంఘం ఏరియా మహాసభలో మాట్లాడుతూ నిత్యం బరువులు మోసే హమాళీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం లేకపోవడంతో వారు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. హమాలీలకు సంక్షేమబోర్డును ఏర్పాటుచేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించి 50 సంవత్సరాలు నిండిన వారికి 5వేలపెన్‌క్షన్ ఇచ్చి,ఆరోగ్యభీమా, డబుల్‌బెడ్ రూం ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఉప్పలయ్య, వీరన్న, వై వెంకన్న, గడ్డం లాలయ్య, నాగేశ్, రవి, బాల్య, ధన్‌రాజ్, కృష్ణ పాల్గొన్నారు.

## ఇల్లెందు వైసీఓప క్లబ్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోప క్లబ్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడులను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు హాజరయ్యారు. వైసీవోప క్లబ్‌లో ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇందులో పాల్గొడానికి విచ్చేసిన అధికారులు, వారి కుటుంబ సభ్యులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. నూతనంగా ఎన్నికైన వైసీవోప క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి, వైసీవోప క్లబ్ మహిళా సెక్రటరీ హేమలత, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ పి.మహేశ్వర్, జాయింట్ సెక్రటరీ పి.పవన్‌కుమార్, కల్చరల్ సెక్రరీ పి.బాలాజినాయుడు, స్పోర్ట్స్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, ట్రెజరర్ జి.సురేష్, అడ్వైజర్ జి.ఆనందరావులు పాల్గొన్నారు.

# రక్తహీనత నివారణే ప్రభుత్వ లక్ష్యం

## న్యూట్రిషియన్ కిట్‌ల పంపిణీలో ఎమ్మెల్యే మెచ్చా





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
మాతా శిశు సంరక్షణకు పెద్దపీట వేసేందుకు, గర్భిణీలలో రక్తహీనత నివారించడం కోసమే ముఖ్యమంత్రి కెసిఆర్ గర్భిణీలకు పోషకాలతో కూడిన న్యూట్రిషియన్ కిట్‌లు పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద న్యూట్రిషియన్ కిట్‌ల పంపిణీ ప్రారంభించారు. రక్తహీనత, పోషకాహార లోపం వలన మాతా శిశుమరణాలు అధికంగా ఉంటుందని వాటి నివారణ కోసమే ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఎఎన్ఎంలకు యూనిఫామ్‌లను మెచ్చా పంపిణీ చేశారు.

**క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన మెచ్చా:**
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ప్రభుత్వ కానుకగా అందజేసిన గిఫ్ట్ ప్యాకెట్‌లను , కల్యాణ లక్ష్మి చెక్కులను మెచ్చా పంపిణీ చేశారు. పేరాయిగూడెం లో క్రైస్తవ సోదరులకు కానుకలు పంపిణీ చేసిన మెచ్చా మాట్లాడుతూ అన్నిమతాలను గౌరవిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు, వైస్ ఎంపిపి ఫణీంద్ర, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు, న్యూట్రిషన్ కిట్‌లు పంపిణీ

**దమ్మపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం పోషకాహార లోపాన్ని అధికమించేందుకు ఏర్పాటు చేసిన కెసిఆర్ న్యూట్రిషియన్ కిట్‌లను శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు ప్రారంభించారు. బుధవారం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీటిని పంపిణీ చేశారు. అర్బన్‌కాలనీలో గల ప్రార్థనా మందిరంలో క్రైస్తవ సోదరులకు కానుకలను పంపిణీ చేశారు. పట్వారిగూడెం పిహెచ్‌సిలో న్యూట్రిషియన్ కిట్‌లను పంపిణీ చేశారు. మల్లారం కాలనీలో జరిగిన పుష్పాలంకరణ వేడుకలో మెచ్చా పాల్గొన్నారు ఈకార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, యార్లగడ్డ బాబు, చామర్తి గోపి, పగడాల రాంబాబు, అబ్దుల్‌జిన్నా, ఉయ్యాల లక్ష్మినారాయణ, లోకేష్ పాల్గొన్నారు.

# సింగరేణిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

## ఒక్క రోజులోనే 54 వేల 902 టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా

**సత్తుపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
సింగరేణి సీఎండి ఎన్. శ్రీధర్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆధ్వర్యంలో 20వ తేదీన ఒక్క రోజులోనే ఈ ఆర్థిక సంవత్సరంలో 54 వేల 902 టన్నుల బొగ్గును రికార్డు స్థాయిలో వినియోగదారులకు రవాణా చేయడం జరిగింది. కొత్తగూడెం ఏరియాలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు, కిష్టారం ఓపెన్ కాస్టు, పీవీకే 5 ఇంక్ లైన్, రుద్రంపూర్ (సీఎస్‌పీ) ద్వారా ఉత్పత్తి అయిన బొగ్గును రైలు మార్గం ద్వారా 47 వేల 269 టన్నుల బొగ్గును, రోడ్డు మార్గం ద్వారా 7633 టన్నులు, మొత్తం 54,902 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేయడం జరిగిందని కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెలలో 10వ తేదీ నాడు కొత్తగూడెం ఏరియా పరిధిలో 54 వేల 116 టన్నుల రికార్డును మంగళవారం అధిగమించడం జరిగిందని ఆయన అన్నారు. కొత్తగూడెం ఏరియా పరిధిలో ఈ రికార్డు స్థాయి బొగ్గు రవాణాకు కృషి చేసిన ఉద్యోగులను, సూపర్ వైజర్‌లను, యూనియన్‌లను మరియు అధికారులను జీఎం రమేష్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఆయన కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు 82.81 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని అలాగే తదుపరి లక్ష్యమైనటువంటి 57.19 లక్షల టన్నుల బొగ్గు ఉ త్పత్తిని వచ్చే 2022 మార్చి 31 నాటికి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా జనరల్ జె. రమేష్ అధికారులను, సూపర్‌వైజర్లను, కార్మికులను కోరారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా

**దమ్మపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
ప్రతీ పేదవానికి పథకాలు అందాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిలో కొన్ని అరకొరగా అమలు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు ఇవ్వాలని, పింఛను లేని వారికి పింఛను ఇవ్వాలని, మహిళలకు వడ్డీలేకుండా రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని, దమ్మపేటలో జూనియర్ కళాశాల ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కె దస్తగిరి, సంకుపాక ధర్మ, బత్తుల సాయి, లక్ష్మినారాయణ, శివన్నారాయణ, మురళి, జానీ భేగం, నక్క నాగమణి, నాగార్జున, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
ఇల్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ సలీం మాట్లాడుతూ నిరుపేదలకు ఇల్లు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు సక్రమంగా ఇవ్వాలని, దళితబంధు అందరికి ఇవ్వాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన నశించాలని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, మున్నా, బాలయ్య, శ్రీనివాస్, నాగేంద్రబాబు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
మామిళ్ళవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌గా పనిచేస్తున్న ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. కాగా బుధవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి ముత్తమ్మ కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు.

## జిల్లా అధ్యక్షునిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 21, ప్రభాతవార్త**
కాంగ్రేస్ పార్టీలో ఉంటూ జిల్లా అధ్యక్షునిపై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని మానుకోవాలని, అటువంటినాయకులపై పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని మండల కాంగ్రేస్ అధ్యక్షులు వనమా గాంధీ హెచ్చరించారు. బుధవారంని ఐదు మండలాల అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ నుండి ఎన్ని ఒత్తిళ్ళు ఉన్నా నిస్వార్థంగా పార్టీకి ఎనలేని కృషి చేస్తున్న జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పొదెం వీరయ్యను అధ్యక్షపదవి నుండి తొలగించాలంటూ అనుచితవ్యాఖ్యలు చేస్తున్న పార్టీలోని కొందరు నాయకుల వల్ల జిల్లాలో కాంగ్రేస్ కార్యకర్తలు, అభిమానులు అయోమయానికి గురవుతున్నారని, వర్గ, విభేదాలను మాని పార్టీ బలోపేతాని కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ మండలాల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మద్దిశెట్టి సత్యప్రసాద్, ప్రభాకరరావు, గోవిందరెడ్డిలు పాల్గొన్నారు.




## కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించిన బార్ సభ్యులు



**దమ్మపేట రూరల్ ,డిశంబర్ 21 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న కోర్టు భవన ప్రాంగణాన్ని బుధవారం జిల్లా బార్ కౌన్సిల్ సభ్యులు పరిశీలించారు. మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులకు ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ తో మాట్లాడి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేస్తామని బార్ కౌన్సిల్ మెంబర్ ఆఫ్ ఇండియా పి.విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. వీరితో పాటుగా జిల్లా న్యాయవాదులు రామచంద్రా రెడ్డి, గొంది మురళీమోహన్,మల్లెపూల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు సభకు స్వచ్ఛందంగా తరలిన తెలుగు తమ్ముళ్ళు

**దమ్మపేట రూరల్ ,డిశంబర్ 21 ప్రభాతవార్త :**
తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన దేశం పార్టీ బహిరంగ సభకు మండలం నుండి పలువురు తెలుగు తమ్ముళ్ళు స్వచ్ఛందంగా కదలివెళ్ళారు. నాగుపల్లి, మొద్దులగూడెం, దమ్మపేట, మందలపల్లి, శ్రీరాంపురం, పట్వారిగూడెం,గండుగులపల్లి తదితర గ్రామాలనుండి తమ్ముళ్ళు స్వచ్ఛందంగా ఖమ్మం పట్టణానికి చేరుకున్నారు. తెలంగాణలో దేశం తన ఉనికిని చాటుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అనుచరులు జనసమీకరణ చేయడంలో గత వారం రోజులుగా పలు యత్నాలు చేశారు. సాక్షాత్తు పార్టీ మూలస్థంబం తెలంగాణ గడ్డపై పసుపు జెండా ను మళ్ళీ చూపించాలనే గంపెడు ఆశతో వచ్చిన సందర్భంలో ఆయనకు తగిన విధంగా తెలుగు తమ్ముళ్ళు స్వచ్ఛందంగా చేరుకునేందుకు సీనియర్ కార్యకర్తలు కృషి చేశారు. దాని ఫలితంగా మండలం నుండి దాదాపుగా వెయ్యి మంది వెళ్ళినట్లు సమాచారం. ఈ సభతో మళ్ళీ తెలుగు తమ్ముళ్ళలో పూర్వ వైభవం వైపు ఆశలు రేకెత్తుతున్నాయని యన్టీఆర్ అభిమానులు చర్చించుకుంటున్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ



**అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 21, ప్రభాతవార్త**
క్రైస్తవ సోదర, సోదరీమణులకు తెలంగాణా ప్రభుత్వం మంజూరు చేసిన నూతన దుస్తులనుబుధవారం స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికనందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలు పండుకలను ఘనంగా నిర్వహించుకునేందుకుప్రభుత్వం ప్రతి సంవత్సరం కానుకలను పంపిణీ చేస్తుందని తెలియజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం య ర్రగుంట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోన్యూట్రిషన్ కిట్లను గర్భిణీ మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి లలిత, బి.ఆర్.యస్ మండలఅధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, తహశీల్దార్ భద్రకాళి, యం.పి.డి.ఓ రేవతి, వైస్ యం.పి.పి రామారావు, పలువురుప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు పౌల్ మృతికి తమ్మినేని నివాళులు

వైరా,డిశెంబర్21,ప్రభాతవార్త:

సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు, వైరా సొసైటీ మాజీ డైరెక్టర్, వైరా స్టడీ సర్కిల్ సభ్యులు కామ్రేడ్ బందెల పౌల్(56) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. మరణవార్త తెలిసిన వెంటనే సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేతినేని సుదర్శన్‌రావుఉ, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం నందు అమరజీవి కామ్రేడ్ బందెల పౌల్ భౌతికఖాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతునికి భార్య,



ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకరు సుధాకర్, మెరుగు సత్యనారాయణ, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్,, టిఆర్ఎస్ నాయకులు దార్న రాజశేఖర్, ఫణితి సైదులు, సిపిఐ(ఎం) పార్టీ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వాసిరెడ్డి విద్యాసాగర్, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, మెరుగు రమణ, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటయ్య, బెజవాడ వీరభద్రం, గొల్లపూడి ప్రకాశరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, షేక్ జమాల్, బానోతు మధు, తోట కృష్ణవేణి, ఇమ్మడి సుధీర్, సర్పంచ్‌లు తుమ్మల జాన్‌పాపయ్య, మంచాల జయరావు, నారికొండ అమరేందర్, పలు పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా సునీత జన్మదిన వేడుకలు

వైరా,డిశెంబర్21,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా కోఆర్డినేటర్ 5వ వార్డు కౌన్సిలర్ లయన్ మాదినేని సునీత జన్మదిన వేడుకలు వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ సభ్యులందరూ పుట్టినరోజు, పెళ్లిరోజు జరుపుకుంటూ క్లబ్ నుండి నిరుపేదలకు సేవలు అందిస్తూ జరుపుకోవడం పట్ల ఆయన లయన్స్ సభ్యులను అభినందించారు. మాదినేని సునీత కౌన్సిలర్‌గా సేవలతో పాటుగా లయనిజంలో కూడా ఆమె సేవలు అందిస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పదవుల్లో రాణించాలని ఆకాంక్షిసూనత ఇటువంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించి కేక్ కట్ చేసి సభ్యులందరూ దంపతులను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సునీత మాట్లాడుతూ శుభాకాంక్షలు



తెలిపిన ప్రతిఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, లయన్స్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, కొణతాలపల్లి సుబ్బారావు, పులి కృష్ణార్జున్‌రావు, కొల్లా రాం బాబు, మరికంటి గోపాల్,రాయపూడి రజిని, రంగా వాసవి పాల్గొన్నారు.

## ర్యాలీతో ఖమ్మం బయల్దేరిన తెలుగుదేశం నాయకులు

వైరా,డిశెంబర్21,ప్రభాతవార్త:

వైరాలోని టిడిపి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ళు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నుండి మోటార్‌సైకిల్ ర్యాలీతో ఖమ్మం బయల్దేరి చంద్రబాబునాయుడు మీటింగ్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెరుకూరి చలపతి, అధ్యక్షులు సురేందర్, రాణి, రామకృష్ణ, రాధాకృష్ణ, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ పాలనలో ప్రమాదపు అంచున భారత్

కారేపల్లి, ప్రభాతవార్త:

కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా, మోదీ పరిపాలనలో దేశం ప్రమాదపు అంచున ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. కారేపల్లి మండలం పాటిమీదగుంపులో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలే ఎజెండాగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు రంగ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్నే నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. దేశంలో నిరుపేదలు బతికేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యావసర సరుకులు మొదలు జీవన విధానానికి అవసరమయ్యే ఏవస్తువు పేదోడికి అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాల నుంచి మళ్లించేందుకు సరిహద్దు, ఆలయాల వివాదాలను తెరపైకి తెస్తూ ప్రజల ఆలోచనలను మళ్లించే విధంగా చేస్తున్నప్పటికీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలో వాపపక్షాలు బలహీనపడటంతో మోదీ ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో పొత్తు విషయాలపై చర్చించి పోటీ చేసే స్థానాల గురించి వెల్లడిస్తామన్నారు. కేసీఆర్ కమ్యూనిస్టుల ఆవశ్యకతను



గుర్తించారన్నారు. అందులో బాగంగానే ప్రజా సమస్యల పరిష్కారానికి పలు డిమాండ్లు పెట్టే మునుగోడులో మద్దతు తెలిపామన్నారు. పొత్తుకంటే మిత్రపక్షాలు అన్ని సీట్లు గెలువవచ్చున్నారు. ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభకు కేరల ముఖ్యమంత్రి విజయన్ రానున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభను ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు, కర్దర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, కొండెబోయిన నాగేశ్వర్‌రావు, మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సీతారాములు, సురభాక ధనమ్మ, యనమగండ్ల రవి, మాలోత్ రామకోటి, పోతురాజు చంద్రావు, మనెన్నం బ్రహ్మయ్య, ఎరిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్

సత్తుపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణం, పాత సెంటర్‌కు చెందిన రాజ పుత్ర లాడ్జి సింగ్ కుమారుడు వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూరులను బుధవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరపనేని బాబిలు ఆశీర్వదించారు. అనంతరం ఆశా వర్కర్లకు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బందికి చైర్మన్ మహేష్, వీరపనేని బాబీలు ఈ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేయడం జరిగింది.






## మత్స్యకారునికి నిత్యావసర సరుకులు పంపిణీ



వైరా,డిశెంబర్21,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు మాటూరిపేటకు చెందిన మత్స్యకారుడు యామాల పరమేశ్వరరావు గులియన్ బ్యారీ సింద్రోమ్ అనే వ్యాధితో కాళ్ళు, చేతులు పూర్తిగా చచ్చుపడిపోయి వైద్యసేవలు చేయించుకొని కోల్కొంటున్నాడు. ఈ పరిస్థితుల్లో క్రిస్మస్ పండుగ సందరర్భంగా సహచర మత్స్యకారులు ఆయన కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు రూ.10వేలను ఆర్థిక సహాయంగా అందించారు. గతంలో సహచర మత్స్యకారులు వ్యాధి నియంత్రణ కోసం సుమారురూ.66400లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## టిటిడబ్ల్యూయుఆర్‌జెసి ముసలిమడుగులో ప్యానల్ ఇన్స్పెక్షన్



వైరా,డిశెంబర్21,ప్రభాతవార్త:

వైరా మండలం టిటిడబ్ల్యూయుఆర్‌జెసి ముసలిమడుగులో బుధవారం జెడ్పిహెచ్ఎస్ గన్నవరం ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య ఆధ్వర్యంలో ప్యానల్ ఇన్స్పెక్షన్ జరిగింది. ఈ సందరర్భంగా పాఠశాల వాతావరణం, తరగతి గది బోధన పరిశీలించారు. విద్యార్థినిల స్పందన బాగా ఉంది. విద్యతో పాటు క్రీడలు, ఆర్ట్ ఎడ్యుకేషన్‌లో విద్యార్థులు మంచి ప్రావీణ్యతను కలిగి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులుగా పి.రామకృష్ణస్వామి, షఫి, భాస్కర్, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, యాకూబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. టిటిడబ్ల్యూఆర్‌జెపి ప్రిన్సిపాల్ నాగేంద్రమ్మ, వారి సిబ్బంది సహకరించారు.

## విజయవంతమైన గోపాలమిత్ర వైద్యశిబిరం

వైరా, డిశెంబర్21,ప్రభాతవార్త:



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో వైరా మండల అష్ణగురినత గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇటుకల మురళి గోపాలమిత్ర పశువైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఖమ్మం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యదనిర్వాహణాధికారి వైరా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ రైతులకు కృత్రిమ గర్భధారణ ఈనిన పశువులకు 2 నుండి 3 నెలలకు మరల కృత్రిమ గర్భధారణ చేయడం వలన చేకూరు ప్రయోజనాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 25 గర్భకోశ వ్యాధులు, పశువులకు చూడి పరీక్షలు, 33 దూడలకు నత్తల మందు, జనరల్ కేసులు 12 చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ టి.లక్ష్మణాచారి, మోతుకూరి వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు షేక్ ఖాసిం సాహెబ్, షేక్ సుభాని, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మా శవాల మీద క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసుకోండి

## మేము సండ్రకు అనుచరులమే, ఎమ్మెల్యే సండ్రకు కేశ్వాపురం రజకుల ఆవేదన



తల్లాడ, ప్రభాతవార్త

క్రీడా తాము నివాసం ఉంటున్న స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటుచేస్తామంటే అక్కడ తమ శవాలపై మైదానం ఏర్పాటు చేసుకొని ఆటలు ఆడుకోవచ్చునని మండలంలోని కేశ్వాపురం గ్రామంలో నాలుగు కుటుంబాలు అంటున్నాయి, తాము 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న స్థలాన్ని క్రీడామైదానం చేస్తామని అధికారులు నాలుగైదు నెలలుగా వేధిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జోక్యం చేసుకోవాలని కేశ్వాపురం గ్రామంలో రజకులు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము కూడా ఎమ్మెల్యే సండ్రకు అనుచరులుగానే ఉన్నామని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేది కూడా తమ పిల్లలేనని, పాఠశాల క్రీడా మైదానం కోసం తమ నివాసస్థలాలే కావాలని అధికారులు పట్టుపట్టడం సమంజసంగా లేదని వారు పేర్కొన్నారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములు మరో రెండు . మూడుచోట్ల ఉన్నాయని, వాటి జోలికి వెళ్లకుండా తాము నివాసం ఉంటున్న స్థలంలోనే క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని పట్టుబడితే తమ శవాలపై క్రీడామైదానం ఏర్పాటుచేసి ఆటలు ఆడుకోవచ్చునన్నారు. గ్రామంలో ఉన్న తమ నాలుగు కుటుంబాలపై అధికారులు గత ఆరు నెలలుగా మానసికంగా వేధింపులకు గురి చేస్తారన్నారని పేర్కొన్నారు.

తమకు డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించారని, తాము గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న స్థలాన్ని క్రీడా మైదానం కోసం ఇవ్వడానికి మైదానానికి ఇవ్వడానికి తాము సిద్ధంగా లేమన్నారు. తాము ఉంటున్న డబుల్ బెడ్‌రూమ్స్‌లో కనీస సౌకర్యాలు కల్పన జరగలేదన్నారు. విద్యుత్ సౌకర్యం, మంచినీరు. రహదారి కూడా లేదని వారు అన్నారు. వర్షాకాలంలో తాము అనుభవిస్తున్న బాధలు అంతాఇంతా కాదన్నారు. తామురెండు ప్రాంతాల్లో పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నా మన్నారు. ప్రభుత్వానికి గ్రామంలో ఉన్న మరో ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వం సరిపడకపోతే తాము ఉంటున్న స్థలం ఇవ్వడానికి అభ్యంతరం లేదన్నారు. డబుల్‌బెడ్ రూమ్స్ కేటాయించామని అన్ని సౌకర్యాలతో నివాసం ఉంటున్న స్థలాన్ని ఖాళీ చేసి క్రీడామైదానానికి ఇవ్వమనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జోక్యం చేసుకొని ఆ సమస్యను పరిష్క రిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా మండల కార్యదర్శి షేక్ లాల్‌మియా, బాధితులు పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## బిటి రోడ్డు పనుల పరిశీలన



తల్లాడ,ప్రభాతవార్త

మండలంలోని గోపాలపేట బిటి రోడ్డు పనులను ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. అన్నారుగూడెం నుంచి గోపాలపేట వరకు సుమారు 50 లక్షల రూపాయల పనులు ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఈ పనులు జరుగుతుండగా ఎంపిపి ఆప్రాంతానికి వెళ్ళిరోడ్డునిర్మాణ తీరును పరిశీలించారు. నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.ఈయన వెంట పిఆర్ ఎఇ అశోక్ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, కొమ్మినేని శ్రీనివాసరావు, చిన్న తిరుమలయ్య ఉన్నారు.

## మండలంలో ట్రైనీ కలెక్టర్ పర్యటన



తల్లాడ,ప్రభాతవార్త

మండలంలో ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా పర్యటన కొనసాగుతోంది. గత కొన్నిరోజులుగా వివిధ శాఖల పనితీరును పరిశీలించిన ఆమె బుధవారం నీటిపారుదల శాఖ పనితీరును తెలుసుకున్నారు. మండలంలోని నారాయణపురం, బాల్పపేట గ్రామాల్లో పర్యటించారు. ఆమె ప్రభుత్వ భూములు, నీటి పారుదల కాలువలు, వాటి పర్యవేక్షణ, నీటి సరఫరా వంటి అం శాలను అడిగి తెలుసుకున్నారు. పంట కాలువల్లో నీటి పారుదలనుపరిశీలించి నీరు పరిమాణం ఎంత? ఎన్ని ఎకరాలకు ఎన్ని క్యూసుక్కుల నీరు సరిపోతుంది. ఆరు తడి పంటలకు, వరి పంటకు ఎంత నీరు అవసరం ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహశీల్దార్ శ్రీలక్ష్మి, గిరిదావర్ రాధిక, ఇరిగేషన్ ఎఇ ఆయేషా ఉన్నారు.

## రెడీమేడ్ షాప్‌ను ప్రారంభించిన జట్పీటిసి



కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని మధిర రోడ్‌లో ఏకె ఫ్యాషన్స్, శారీస్, రెడీమేడ్ షాప్‌ను బుధవారం జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు లక్కినేని రఘు ప్రారంభించారు. షాప్ యజమాని బండి కృష్ణ మాట్లాడుతూ అధునాతనమైన ఎన్నో మోడల్స్‌లో, డిజైన్లలో ఉన్న వస్త్రాలను అతి తక్కువ ధరకు ఈ పండుగల తరుణంలో మా షాప్ ద్వారా అందించుటకు సంతోషిస్తున్నామన్నారు. మా వద్ద పిల్లలకు, పెద్దలకు, మహిళలకు కంచి, ధర్మవరం, బెనారస్ పట్టు చీరలతో పాటు, కాటన్ చీరలు, ఎంబ్రాయిడింగ్ చీరలు, వర్క్ చీరల్లో ఎన్నో మోడల్స్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన మోడల్స్‌తో కల్లూరులో మా దుకాణం నందు చేనేత చీరలు కూడా ఎంతో ప్రాముఖ్యతను చాటుకున్నాయని తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రారంభించడం ఆనందదాయకం



కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని రాధాకృష్ణమూర్తి హాస్పటల్ రోడ్‌నందు గల గౌరవరపు కిషోర్ కాంప్లెక్స్ నందు ఖమ్మం జిల్లాలో 8వ బ్రాంచిగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌ను బుధవారం జిల్లా సెక్టార్ అధికారి వడ్డానం శరత్‌బాబు, మేనేజర్ పోతురాజు ఆధ్వర్యంలో జ్యోతి వెలిగించి నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా సమన్వయకర్త పసుమర్తి చందర్‌రావు, మండల రైతు సమన్వయకర్త లక్కినేని రఘు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, ఆర్యవైశ్య యువ నాయకులు కాటేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది వ్యాపారులకు, రైతులకు ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని, ఇంటర్నేషనలన బ్యాంక్ కల్లూరులో ఏర్పాటు చేయడం వలన ఈ దేశంలో ఉన్న వారికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందని కొనియాడారు.

## తెలుగుదేశం సభకు తరలిన కార్యకర్తలు, నాయకులు



కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే సభకు తెలుగుదేశం జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నందున బుధవారం మండలం నుంచి 60 కారులు, 15 ఆటోలలో తరలివెళ్ళినట్లు మండల పార్టీ అధ్యక్షులు బి. చిట్టిబాబు, నాయకులు పోట్రు శ్రీను, కొమ్మినేని బాబు తెలిపారు. ఈ సభ వలన టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద వితరణ

సత్తుపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్నటువంటి శ్రీ శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప దేవాలయంలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ అన్న ప్రసాద కార్యక్ర మం ధార రాఘువ, వడ్లపూడి భార్గవ్ వారి కుమారుల జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ ద్రావణం రాజు మల్లిఖార్జున శర్మమాట్లాడుతూ ధారా రాఘువ, వడ్ల పూడి భార్గవ్ వారి కుమారుల జన్మదినం సందర్భంగా 200 మందికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి దోసపాటి అమర లింగేశ్వరరావు, ట్రస్టు సభ్యులు భీమిశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి శివ కుమార్, మామిడి శ్రీనివాసరావు, రవి కుమార్, మట్టా అజయ్ కుమార్, గుండు ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు ఇచ్చేవారు కాదు ... సేవ చేసే వారు గొప్ప
## కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి



సత్తుపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

డబ్బు ఇచ్చే వారు కాదు సేవ చేసే వారు గొప్పవారని పట్టణానికి చెందిన శ్రీ వాణి బాలికల కళాశాల కరస్పాండెంట్ పాల ప్రవీణ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్‌నగర్‌లో స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యమ్రాలకు వితరణ ఇవ్వగలగడం కంటే అట్టి నగదును సేవా భావంతో పారదర్శకంగా, సన్మార్గంలో వెచ్చించడమే గొప్ప అని ఇటువంటి సేవా కార్యక్రమాలను నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ చేస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్‌లు మాట్లాడుతూ ప్రవీణ్ రెడ్డి తండ్రి పాల నర్సింహారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా రూ. 5 వేలు రగ్గులు పంపిణీకి చేయూతగా అందజేశారని, నిరుపేదలకు సేవా దృక్పదంతో రగ్గులు పంపిణీ చేయడం అ భినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్. చాంద్‌పాషా, నాయకులు మదీనా, జెన్ని, సంస్థ డైరెక్టర్ నాగు, బొల్లిపోగు సురేష్, గద్దల రాజా, బైగాని శ్రీనివాసరావు, గుడిపుడి సుధీర్, మాదిరాజు పుల్లారావు, పాలకొల్లు శ్రీనివాసరావు, రాగం శ్రీను, చల్లారి కృష్ణయ్య, దాది సంధీప్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత తేదేపాదే...



***తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :***
తెలంగాణ అభివృద్ధి ఘనత తెలుగుదేశం పార్టీ తనని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవరం పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని కేశవపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానినన ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకుడు దొండేటి సురేష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.... హైదరబాద్ మహా నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత తమదేనన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులను నిర్మించి ఐటీ, వైద్య, విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామని తెలిపారు. ప్రజల వద్దకే పాలన తెచ్చి మహిళలకు పావలా వడ్డీకే రుణాలు అందించి ప్రోత్సాహించామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సందర్బంగా కూసుమంచి నుండి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపిన దొండేటి సురేష్‌ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సీనియర్ నాయకులు కంభంపాటి మోహన్‌రావు, పార్లమెంట్ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, ఆపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, మందపల్లి కోటి, నల్లమల రంజిత్, ఆనంద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుపై అవగాహన సదస్సు

***ముదిగొండ,డిసెంబర్ 21, ప్రభాతవార్త :***
మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం 2వ విడత కంటి వెలుగుపై అవగాహన ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వెలుగు నిర్వహణ కోసం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలోని క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పంచాయితీ అదికారి తెలిపారు. ఈ సందర్బంగా ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18నుంచి అన్ని గ్రామ పంచాయితీలలో



ప్రారంభమౌతాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. అనంతరం ప్రజుల ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయితీ సిబ్బంది కృషి చేయాలని కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన వారికి కంటి అద్దాలు ప్రభుత్వమే ఇస్తున్నదని వారు తెలిపారు. కంటి వెలుగు నిర్వహించే ప్రదేశాలలో త్రాగునీరు, కుర్చీలు, పారిశుద్ధ్య ఏర్పాటు చేయలని పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఎంపీవో పి సూర్యనారాయణ, ముదిగొండ వైద్య అధికారిని అరుణాదేవి, వల్లబి వైద్యాధికారి ధర్మేందర్, దుర్గ, వైద్య సిబ్బంది, ముదిగొండ సర్పంచ్ లక్ష్మీ, వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభకు పెద్దఎత్తున తరలిరండి

***ముదిగొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త***
ఖమ్మం నగరంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఈ నెల 29,30,31వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఇట్టి మహాసభల సందర్బంగా లక్ష మందితో జరుగు భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరు కానున్నట్లు సీఈపెం రాష్ట్ర నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు బుధవరం పేర్కొన్నారు. ముదిగొండలోని మచ్చ వీరయ్య భవనంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కోల్లేటి ఉపేందర్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... దేశంలో బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం అవుతున్నారన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల చరిత్రను తిరగరాసే హిందూ మతోన్మాద ఆర్ఎస్ఎస్ నాయకుల్ని దేశ భక్తులుగా పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశంగా చేరుస్తుందని, ఇట్టి దుర్మార్గామైన క్రియను తిప్పి కొట్టాలన్నారు. సర్వ మతాలను సమానంగా చూడాల్సిన పాలకులకు పరమత దహనం లేదని అన్నారు. కమ్యూనిస్టు




పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలన్నారు. మోదీ అమితు షా ద్వయం ఈడిని అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్య బద్దంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వలను కూలదోసూనత ఉందన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ మహాసభల విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలని మండలంలో త్రపి గడపకు పార్టీ కార్యకర్తలు వెళ్ళి మహాసభలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని 6వేల మంది ప్రజల్ని మండలం నుండి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకలు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, వేల్పుల భద్రయ్య, మందరపు పద్మ, వెంకయ్య, మరికంటి వెంకన్న, కందిమల తిరుపతి, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, చిరుమరి ఎంపీటీసీ కోల్లేటి పయ్యావుల ప్రభావతి, అరుణ, చెన్ను, అంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలింఫియాడ్‌లో డిస్టిక్ట్ టాఫర్లుగా సాయి వివేక భారతి స్కూల్ విద్యార్థులు

***కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:***
కొత్త లింగాల శ్రీ సాయి వివేకా భారతి స్కూల్ విద్యార్థులు ఎస్ఆర్ఎఫ్ హైదారాబద్ నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో డిస్టిక్ట్ టాఫర్లుగా నిలిచారు. 7వ తరగతికి చెందిన భవ్యశ్రీ, 4వ తరగతికి చెందిన లాస్యశ్రీ టాఫర్లుగా నిలిచారు. బుధవారం స్కూల్‌లో కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, హెడ్ మాస్టర్ కొమ్మినేని రాజ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి వారి ప్రతిభను కొనియాడారు.






### కంటి వెలుగును విజయవంతం చేయండి



***నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:***
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విషయమై వివిద ప్రభుత్వ మండల శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య మాట్లాడుతూ వచ్చే జనవరి 18వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళాలని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఆమె చెప్పారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపివో శివ, నేలకొండపల్లి, బోదులబండ పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ మణిదీప్, డాక్టర్ గౌతమ్, మండల విద్యుత్ ఏఇ కే.రామారావు, మండల ఐకెపి ఏపిఎం కే.అశోకరాణి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, విద్యాశాఖ అధికారులు, కేడిఎస్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



***నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:***
రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘ ఉద్యోగుల హెచ్.ఆర్.సి పాలసీ జీవో నెంబర్ 44 అమలు చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేలకొండపల్లి లోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణ నందు మండల సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు ఐనంపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో వివిద పిఏసిఎస్‌ల సిఇవోలు ఖమ్మం వెంకటేశ్వర్లు, కోటయ్య, మాధవరావు, పరమేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, సంఘం ఉద్యోగులు, సిబ్బంది కనపర్తి నాగేంద్రరావు, బిక్షం, రేపాల నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు సభకు తరలిన తెదేపా శ్రేణులు

***తిరుమలాయపాలెం,డిసెంబర్ 21, ప్రభాతవార్త :***



తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసూనత పార్టీకి పూర్వ వైభవం తీసుకుని వచ్చేలా కార్యకర్తలతో కలిసి శాయశక్తులా కృషి చేస్తానని పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ బుధవారం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుండి ఆయన ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్ళారు. తొలుత గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నామా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ ప్రూద్, మల్లీడు రమేష్, నాగేశ్వరరావు, లింగయ్య, శ్రీను, రంగయ్య, కిరణ్, పాల్గొన్నారు.

# కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్ ఒక చారిత్రాత్మకం

**- బిడ్డ కడుపులో ఉన్నప్పుడు న్యూట్రిషన్ కిట్... డెలివరీ అయిన తరువాత కేసీఆర్ కిట్**

**- జిల్లా కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

బిడ్డ కడుపులో ఉన్నప్పుడు న్యూట్రిషన్ కిట్... డెలివరీ అయిన తరువాత కేసీఆర్ కిట్‌ను అందిస్తున్నారని, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఇక చారిత్రాత్మకమం అని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మహిళలు, మాతాశిశు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో కళ్లారా చూస్తున్నామని అన్నారు. గర్భిణీలను రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను బుధవారం రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో కిట్లు పథకం ప్రారంభించడం మహిళలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరో మారు నిరూపితమైందన్నారు. జిల్లాలో ఎనీమియా లోపం ఉన్నట్లు చేపట్టిన పలు సర్వేల్లో వెల్లడైందని, అందుకే కొత్తగూడెం జిల్లాలో తొలివిడతలో దాదాపు 16 వేల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు సంరక్షణకు పెద్దపీట వేస్తుందని, అందుకే మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్‌హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కిట్లను పూర్తిస్థాయిలో వినియోగించాలని, కుటుంబంలోని వారికి కాదన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనతో పుట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ఈ రోజు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇదొక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.25 లక్షల మంది గర్భిణీలు ఉన్నారని, దీని కోసం ప్రభుత్వం రూ.50 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్లలో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్లు, కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... తల్లి, బిడ్డ సంరక్షణ కేసీఆర్ బాధ్యత అని చెప్పారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఇంత ఆలోచన ఏనాడూ ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. తల్లిబిడ్డ సంరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు వినియోగం వల్ల పండంటి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... గర్భిణీల్లో రక్తహీనతను తగ్గించడానికి కేసీఆర్ న్యూట్రికిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలను సంరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. అందులో మన జిల్లా కూడా ఉండటం ఎంతో సంతోషమని అన్నారు. ప్రతీ గర్భిణీకి రెండుసార్లు ఈ కిట్టు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైరపర్సన్ కాపు సీతాలక్ష్మీ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు, డాక్టర్ కుమారస్వామి, డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్ఎస్ రవిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**-ప్రజల ఆరోగ్య పరిరక్షణపైనే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**-మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేసీఆర్ న్యూట్రీకిట్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21:*

మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల కోసం న్యూట్రీషన్ కిట్లను ప్రవేశపెట్టి అందజేస్తుందన్నారు. కాన్పుల సమయంలో రక్తహీనతతో గర్భిణీలు అనేక సమస్యలు ఎదర్కొంటున్నారని దీనిని గుర్తించి సీఎం కేసీఆర్ పౌష్టిక ఆహారం అందించేందుకు రక్త హీనత ఉన్న జిల్లాల్లో తొలి విడతగా న్యూట్రీషన్ కిట్లు అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయలు కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో కె.వీరబాబు, ఆర్ఎం డాక్టర్ నరేష్, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒలంఫియడ్ మ్యాథ్స్ టాలెంట్‌లో టాఫర్‌గా నిలిచిన భరత్‌చంద్ర

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :*



శ్రీనివాసరామనుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంఫియడ్ మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలో జిల్లా టాఫర్‌గా నిలిచిన ఖమ్మం ఎస్‌విఎం సెంట్రల్ ఫబ్లిక్ స్కూల్ 6వ తరగతికి చెందిన గుండె భరత్‌చంద్ర టాఫర్‌గా నిలిచాడు. బుధవారం హైద్రబద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్వీ రమణరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.


